# సుమబాల

## అంతర్జాల పిల్లల మాసపత్రిక

01-05-2026 సంపుటి -1 మే సంచిక-5 రూ50/-



# సుమబాల

## అంతర్జాల పిల్లల మాసపత్రిక






# సుమబాల పరివారం


**సంపుటి :1** **ఫిబ్రవరి 2026** **సంచిక:2**


**సంపాదకురాలు :అవుతు శ్రీవిద్య**

**సహ సంపాదకులు :ఈ శ్రీనివాస రెడ్డి**

**ముఖచిత్రం & ఏ ఐ చిత్రాలు :మోక్షదేవ్**

**గ్రాఫిక్స్:జ్ఞానిక**

**చందా వివరాలు:**

సంవత్సర చందా రూ 500 (ఆన్లైన్ )

సంవత్సర చందా రూ 1000 (ప్రింట్ )

ప్రకటనలు , చందాలకు మరియు రచనలు ,అభిప్రాయాలు

పంపవలసిన చిరునామా

sumathibalapatrika@gmail.com


ప్రచురణ

**సుమతి పబ్లికేషన్స్**

(RC NO.:538/2006 )

హౌస్ నం :26 -46 -79,వేణుగోపాల నగర్,
గుంటూరు ,ఆంధ్రప్రదేశ్








# మా విన్నపం ...

**సుమబాల.. బాలల చేతిలో సుమమాల**

చక్కని కథలతో.. ధారావాహికలతో.. అందమైన రంగురంగుల బొమ్మలతో జనవరి – 2026 సంచిక మీ ముందుకు వచ్చేసింది.

అచ్చులో కూడా అందుబాటులో వుంది మీ అభిమాన సుమబాల పత్రిక.

అప్పటి చందమామను గుర్తుకు తెచ్చేలా ఉత్తమ సంస్కారాలతో, అలనాటి చందమామకు రచనలు చేసిన అతిరథ మహారథుల సహకారంతో సుమబాల సృష్టి జరిగింది.

మీ అందరి ప్రోత్సాహ సహకారాలతో ఈనాటి బాలలకు కూడా, ఆనాటి చందమామను పోలిన సుమబాల పరిచయం చెయ్యడం సాధ్య పడుతుంది. ఈ బాలలు కూడా తమ బాల్యంలోని మధురిమలను మరువలేని జ్ఞాపకాలుగా మనలాగే మార్చుకోనివ్వండి.

ఈ సందర్భంగా గాలిబ్ పలుకులు స్ఫురణకు వస్తున్నాయి –

దేవుడితో అంటాడు – ఉందో లేదో తెలియదు నీ స్వర్గం తిరిగిచ్చేయ్ నా బాల్యం. తిరిగిచ్చేద్దాము వారికి ఆ అందమైన బాల్యాన్ని సుమబాల వారి చేతికి అందించి.

మీ ప్రియమైన చిన్నారులకు ఈ సాహితీ చందమామను కానుకగా అందివ్వండి. వారి ముఖంలోని సంతోషపు వెలుగులను మీ గుండెల్లో నింపుకోండి.





# లోపలి పేజీలలో .....


## చిన్నకథలు:

1.కరుణించిన గోమాత

2.భలే భలే అమ్మమ్మ

3.ఇచ్చిన మాట

4.కోశాదికారి ఎంపిక

5.నక్క శిక్షణా శిబిరం

6.పాపం గుర్రం

7. ఉప్పు మూట -దూది మూట

8.పొగరుబోతు

9.అనగనగ కొన్ని నక్షత్రాలు

## పెద్ద కథలు :

1. సిన్ను సీతాలమ్మ తిరణాల

2. .బుడ్డ మిరపకాయ

## బాల గేయాలు:

1. అడుగు అడుగు

2.నాన్న అంటే

3. వాన వాన వల్లప్ప

## బొమ్మల కథలు:

అలీ బాబా 40 దొంగలు

రాము & రోబో

## సైన్సు కథలు:

కోపర్నికస్

## నీతి కథలు:

చిరంజీవులు

అక్బర్ బీర్బల్ కథలు

తెనాలి రామకృష్ణ కథలు

ముల్లా నసీరుద్దీన్ కథలు

నీతి చంద్రిక కథలు

భేతాళ కథలు

## ధారావాహికలు :

మహాభారతం

విదురుడు

శంభాజీ

## పోటీలు:

1.బొమ్మకు కథ


2.బొమ్మలు వేసి పంపండి

3. పజిల్



## ఇంకా ...

1.రోబో సంగతులు ,2.విహారి ,3.మెదడుకు మేత 4.వేమన పద్యాలు 5. సుమతీ శతకం 6.బొమ్మలు చేద్దాం 7. రంగులు వేద్దాం 8. కనుక్కోండి చూద్దాం 9. తేడాలు కనిపెట్టండి 10.చూడాల్సిన సినిమా 11.వండర్ కిడ్స్ 12. డబ్బు విలువ నేర్పుదాం



# ఎండా కాలం జాగ్రత్తలు

ఎండాకాలంలో వడదెబ్బ (Heatstroke) మరియు డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండటానికి, ప్రతిరోజూ 3–4 లీటర్ల నీరు, మజ్జిగ, లేదా కొబ్బరి నీరు తాగాలి. ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండలోకి వెళ్లకపోవడం మంచిది. వదులుగా ఉండే కాటన్ బట్టలు, టోపీ/గొడుగు

వాడాలి. పుచ్చకాయ, ఖర్బూజ వంటి నీటి శాతం ఎక్కువ ఉన్న పండ్లను ఆహారంలో చేర్చుకోవాలి. ఎండాకాలంలో తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు:డీహైడ్రేషన్ నివారణ: దాహం వేయకపోయినా తరచూ నీళ్లు తాగాలి. నిమ్మరసం, ఓఆర్ఎస్ (ORS), మజ్జిగ, రాగి జావ వంటివి శరీరానికి చల్లదనాన్నిస్తాయి.ఎండలో బయటకు వెళ్తే: గొడుగు, టోపీ, సన్ గ్లాసెస్ తప్పనిసరిగా వాడాలి. ఎండలో వెళ్లే ముందు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవడం మంచిది. ఆహార నియమాలు: తేలికగా అరిగే ఆహారం తీసుకోవాలి. మసాలా పదార్థాలు, వేపుళ్లు (fried foods) తగ్గించాలి. పుచ్చకాయ, కీరదోస, దానిమ్మ, ద్రాక్ష వంటి పండ్లు ఎక్కువగా తినాలి.దుస్తులు: లేత రంగులో ఉండే వదులైన కాటన్ దుస్తులు ధరించాలి. ఇవి శరీరానికి గాలి తగిలేలా చేసి వేడిని తగ్గిస్తాయి.పిల్లలు, వృద్ధుల సంరక్షణ: చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఎండలో తిరగకుండా జాగ్రత్తపడాలి. డీహైడ్రేషన్ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.వేడిని తగ్గించుకోవడానికి: రోజుకు రెండు పూటలా స్నానం చేయడం మంచిది. మట్టి కుండలో నీటిని తాగడం వల్ల శరీరానికి చల్లదనం లభిస్తుంది

–సుమబాల



నమోబాల
పిల్లల మాస పత్రిక

# తమాషాలెక్కలు

## గణిత వినోదం-1

పిల్లలూ!

ఈ నెల మరో గణిత పజిల్ ఆడదామా? మీకు నచ్చిన ఎన్ని అంకెల సంఖ్యనయినా ఒక చిన్న తెల్లకాగితం పై వ్రాయండి. ఇప్పుడు కొన్ని సోపానాలతో మీ అందరిచే 9 అంకెను రాబట్టిస్తాను చూడండి.


స్టెప్-1: ఆ సంఖ్యలోని అంకెలన్నింటిని మొత్తం చేయండి.

స్టెప్-2: అలా చేయగా వచ్చిన మొత్తాన్ని మొదట తీసుకున్న సంఖ్యలోంచి తీసివేయండి.

స్టెప్-3: తీసివేయగా వచ్చిన ఫలిత సంఖ్యలోని అంకెలమొత్తం చేయండి.ఇప్పుడు వచ్చిన ఫలితం ఒక అంకె వస్తే అది ఖచ్చితంగా ★9★ అవుతుంది.

స్టెప్-4: పై ఫలితం ఒకటి కన్నా ఎక్కువ అంకెల గల సంఖ్య అయితే మరల ఆ సంఖ్యలోని అంకెలను కలుపుకుంటూ వెళ్ళాలి.అలా చివరకు ఒక అంకె వచ్చేవరకూ ఆ సంఖ్యలలో అంకెలను కలుపుకుంటూ వెళ్ళితే ఖచ్చితంగా ఆ అంకె ★9★ మాత్రమే అవుతుంది.

ఉదా: మొదటగా తీసుకున్న సంఖ్య 645879 అనుకుందాం. ఈ సంఖ్యలోని అంకెలమొత్తం 39. ఈ 39 ని 645879 లోంచి తీసివేయగా 645840 వస్తుంది.ఈ సంఖ్యలోని అంకెలమొత్తం 27. మరల ఈ సంఖ్యలోని అంకెల మొత్తం చేస్తే చివరకు 9 వచ్చింది చూసారా! మరి మీరూ వేరు వేరు సంఖ్యలకు ప్రయత్నించండి



-కొమ్ముల వెంకట సూర్యనారాయణ





# కరుణించిన గోమాత!

సిరిపురం అను గ్రామంలో గోపన్న గోమతి అను దంపతులు ఉండేవారు. కౌలుకు భూమి తీసుకుని వ్యవసాయం చేసేవారు. తమ పొట్ట బట్ట గడవగా తృణమో ఫణమో మిగిల్చుకుంటూ పొదుపుగా సంసారం సాగిస్తున్నారు. వారికున్న ఒక్కగానొక్క కొడుకు కూడా తన చదువును కొనసాగిస్తూ వ్యవసాయ పనిలో తల్లిదండ్రులకు సహాయపడేవాడు

సహాయపడుతున్నందుకు తల్లిదండ్రులకు ఒకపక్క సంతోషం, వాని చదువు ఏమవుతుందో అని మరోవైపు పరితాపం కలిగించుటను ఆ దంపతులు జీర్ణించుకోలేకపోయారు తమకున్న రెండు కాడెద్దులతో వ్యవసాయం చేసుకుంటూ, కొడుకు చదువును ఓ కంట కనిపెడుతూ ముందుకు సాగుతున్నారు. సకాలంలో వర్షాలు పడనందున వేసిన విత్తనాలు భూమిలోనే ఎండిపోయాయి. కరువు దాపరించింది. ఉన్న రెండు ఎద్దులకు మేత కూడా కరువైంది. అందులోనూ అవి ముసలివైనవి. ఈ పరిస్థితుల్లో ముందుకెలా సాగాలో అర్థం కాక తికమక పడసాగారు.

అంతలోనే భార్య గోమతి కోలుకొని"చూడండి! ఇలా మనం ఆలోచిస్తూ కూర్చుంటే ఏం లాభం లేదు. ముందు మన ఎద్దులకు మేత సంపాదించే మార్గం చూడండి. వాటిని అడవికి తీసుకెళ్లి మేపుకొని వచ్చేటప్పుడు గడ్డి కోసుకొని రండి"అంది.

ఆ రోజు నుండి భార్య ఇచ్చిన సలహా ప్రకారం గా గోపన్న తన ఎద్దులను తోలుకొని అడవికి వెళ్లి మేపుకొని వచ్చేటప్పుడు గడ్డిమోపు తో వచ్చేవాడు. ఆ ప్రకారంగా ఒకరోజు ఎద్దులను తోలుకొని అడవికి వెళ్లి వాటిని మేపుతూ గడ్డి కోయడం ప్రారంభించాడు. అంతలోనే ఉరుముల మెరుపులతో వర్షం ప్రారంభమైంది. గడ్డి కోయడం ఆపి ఓ చెట్టు నీడన చేరాడు. ఎద్దులు మేస్తూనే ఉన్నవి. పెళ-పెళ మంటూ పెద్ద శబ్దంతో పిడుగు పడింది. ఆ పిడుగు షాకునకు పాపం ఆ రెండు ఎద్దులు తన కళ్ళముందే చనిపోవడం చూసి గోపన్న షాఖ్ తిన్నాడు. తేరుకొని

వాటి కళేబరాలపై పడి పడి దుఃఖించాడు. వాటిని ఆ అడవిలోనే దహనం చేసి అత్యంత వేదనతో ఇంటికి వచ్చాడు.

# కథ

ఎద్దుల మరణ వార్త భర్త ద్వారా తెలుసుకొని గోమతి చాలా బాధపడింది. “మనల ఆ దేవుడు ఎందుకిలా పరీక్షిస్తున్నాడో, మన విషయంలో అడుగడుగునా ఇలా నష్టం ఎందుకు సంభవిస్తుందో అంటూ మదన పడసాగింది.

కాస్తోకూస్తో మిగిల్చుకున్న డబ్బు కొడుకు చదువుకూ ఖర్చు అయిపోయింది. బతుకు బండి సాగడం కోసం వారు పట్నానికి వలస పోయారా దంపతులు.

పట్నంలో ఓ రామాలయంలో ఉన్న పూజారి వారికి దేవాలయంలో ఆశ్రయం ఇచ్చాడు. గోమతి ప్రతిరోజు ఆ దేవాలయ ప్రాంగణమంతా కల్లాపి చల్లి ముగ్గులతో అలంకరించేది.

ఆ ఆలయంలో ఉండే గోమాతను రోజూ ప్రదక్షణతో పూజించేది. సీతా రామాంజనేయులను భక్తితో కొలిచేది. భర్త మాత్రం సమీప పట్నానికి వెళ్లి కూలి పనులు చేసుకుని వచ్చేవాడు. కొడుకు ఆలయానికి వచ్చే భక్తులందరినీ పలకరిస్తూ, వారి పాదరక్షణను ఒక క్రమ పద్ధతిలో పెట్టేవాడు.

వచ్చేవారంతా దేవాలయంపై చూపిస్తున్న వీరి శ్రద్ధను గమనించి వారికి తోచిన పదో పాతికో ఇచ్చేవారు. అట్టి డబ్బుతోనే కొడుకు ఒక తోపుడు బండిని కొని గృహోవసర వస్తువులను పట్నంలో అమ్ముకొని వచ్చేవాడు.

అంతేకాకుండా లాటరీ టికెట్లను అమ్మి డబ్బు సంపాదించే వాడు.

తల్లి గోమతి స్త్రీల బట్టలు కుట్టి డబ్బు ఆదా చేయడంతో బ్రతుకు బండి ఓ గాడిన పడింది .

ఇలా ఉండగా ఆలయానికి ఓ రోజు ఓ స్వామీజీ వచ్చాడు భక్తులంతా ఆయనను దర్శించుకుని తమ తమ కష్టాలకు నివారణ ఉపాయములను తెలుసుకుంటున్నారు. పూజారి గోపన్న గోమతీలను పిలిచి”భక్తులందరూ తమ తమ కష్టాలను తెలిపి నివారణ ఉపా యాలని తెలుసుకుంటున్నారు కదా! మీరు ఎందుకు మౌనంగా ఉన్నారు? మీకు ఎలాంటి సమస్యలు లేవా అని స్వామీజీ ప్రశ్నించాడు. “స్వామీజీ మాకు మీతో విడిగా మా సమస్యలు చెప్పుకొని నివారణ ఉపాయాలు అడగాలనుకున్నానము కానీ మీరే స్వయంగా అడగమన్నందుకు అడుగుతున్నాం.” స్వామీజీ! మా బ్రతుకు ఇప్పుడు దినదిన గండంగా సాగుతుంది. కొడుకును చదివిస్తే ఏదన్నా ఉద్యోగం దొరుకుతుందనుకున్నాం. కానీ దొరకలేదు. రెండు ఎద్దులు ఉంటే అవి చనిపోయాయి. చేసే వ్యవసాయం మూల పడింది. ఏ కులో నాలో చేసుకొని అయినా నాలుగు డబ్బులు సంపాదించుకుందామంటే ఆ వసతి కూడా కరువైపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో మేం ఎలా బ్రతికేది స్వామీజీ ?

“చూడండి! మీకో తరుణోపాయం

సెలవిస్తాను.

మీరు 21 రోజులు గో ప్రదక్షణ చేసి, రామకోటిని కూడా రాయవలెను. భక్తిశ్రద్ధలతో సీతారాములను పూజించవలెను. అందరి దేవుళ్ళు గోవులోనే ఉన్నారు. కావున గోవును మాత్రం పూజించకుండా ఉండవద్దు. ఆ గోమాతనే మిమ్ములను రక్షిస్తుంది. అన్నాడు స్వామీజీ.

స్వామీజీ చెప్పిన ప్రకారంగా ముగ్గురు కలిసి మొదట గోవును పూజించి, ఆ తరువాత రామలక్ష్మణులను పూజించి, ఆలయంలోని భక్తులందరికీ తీర్థ ప్రసాదములు ఇచ్చి సర్వదేవతల వ్రతాన్ని పూర్తి చేశారు. తదనంతరం ఆ ముగ్గురు కలిసి భోంచేసి టీవీ చూస్తున్నారు. టీవీ ఛానల్ వారు మధ్యలో 9999549 ఈ నెంబరు గల టికెట్ కు ఒక కోటి రూపాయల బహుమతి వచ్చినట్లు ప్రకటించారు. ఆ నెంబరు టిక్కెట్టు తీసుకొని మా వద్దకు ఇంతవరకు ఏ వ్యక్తి రాలేదు. అని తెలిసింది. డబ్బు పొందుటకు కనీసం మూడు రోజులు మాత్రమే మిగిలి ఉంది ..ఈ నెంబరు గల టికెట్ తీసుకుని టీవీ స్టేషన్ కు వస్తే డబ్బులు చెల్లిస్తామని క్రింది షరతులకు లోబడి మీ డబ్బులు మీరు పొందవచ్చు అని తెలిపారు.

ఆ ప్రకటన టీవీలో చూసి మూడు రోజుల క్రితం తానుకున్న టికెట్లలో ఆ నెంబరు గల టికెట్ ఉన్నట్లుగా గుర్తుకొచ్చి గోపన్న కుమారుడు ఇంట్లోకి వెళ్లి పెట్టెలోని క్రికెట్లని వెతికి చూడగా ఆ నెంబరు గల టికెట్టు దొరికింది. ఇంకేం సంతోషంతో దాన్ని తెచ్చి తల్లిదండ్రులకు చూపాడు. సరిగ్గా అదే నెంబరు అని అంతా గుర్తించారు స్వామీజీ చెప్పినట్లు గోమాత మనలను రక్షించిందని.,

# కథ

వారు ఆనందపడుతూ మరుసటి రోజు ఎప్పుడొస్తుందని. ఎదురుచూస్కుంటూ కంటి నిండా ఆరోజు నిద్రపోయారు

. మరునాడు ఉదయం లేచి ముగ్గురు టి.వి స్టేషన్ కు బయలుదేరారు. స్టేషన్ అంత కోలాహలంగా ఉంది. వీరు వెళ్లి

టికెట్ను కౌంటర్.లో దాఖలు చేశారు. లాటరీ నిర్వహణ యాజమాన్యం టికెట్లు వెరిఫై చేసుకొని ప్రథమ బహుమతి గెలిచిన టికెట్ ఇదే అని నిర్ధారణ చేసుకుని ,గోమతి కుమారుడిని బాబు విజేతగా ప్రకటించి కోటి రూపాయల నగదు నుండి ఇన్కమ్ టాక్స్ 30000 తగ్గించి ఇచ్చారు.

-. గుర్రాల లక్ష్మారెడ్డి"

**బాల గేయం**

అడుగడుగు...
మన గిడుగునడుగు..?
తొడుగు తొడుగు
తెలుగు భాషకు
రక్షణకవచం తొడుగు...
కడుగు కడుగు
తెలుగు భాషపై పడిన
పరభాషా మురికిని కడుగు...
అడుగు అడుగు...
మన గిడుగును అడుగు...
తెలుగంటే..?
మీకెందుకింత మమకారమని..?
పరభాషలంటే..?
మీ కెందుకింత వికారమని...?
తెలుగు భాషా ప్రియుడు...
పరభాషలపై పడిన పిడుగు...
అమ్మ అమృతభాషకు గొడుగు...
ఆంధ్ర భాషా పితామహుడు....
గ్రాంథికాన్ని గంగలో కలిపిన ఘనుడు...
మన గిడుగు పలికే సత్యమొక్కటే...!
తెలుగు భాష...నా శ్వాస..!
తెలుగు తల్లి....నా కన్నతల్లి..!
ఆ తల్లి రుణం తీర్చుకోవడానికే..!
నా పోరాటమంతా...
నా ఆరాటమంతా...
నా తపనంతా...
నా తపస్సంతా..!

**పోలయ్య కూకటపల్లి**

# కథ



# భలే భలే అమ్మమ్మ

అమ్మమ్మ వసంత వంటింట్లో లడ్డూలు చేస్తున్న కమ్మటి వాసన ఇల్లంతా గుప్పుమంది. వేసవి సెలవులు కావడంతో వసంత మనవళ్లు, మనవరాళ్లు అందరూ రేపల్లెకు వచ్చారు. ఆడుతూ పాడుతూ అల్లరిచేస్తూ సరదాగా గడుపుతున్నారు.

ఇంతలో శౌనక్ "ఆ .. ఇది నా మామిడిపండు, నువ్వెందుకు తీసుకున్నావు?" అని తమ్ముడు మౌనీష్‌తో గొడవపడుతున్నాడు.

"వాడి తప్పేమీ లేదు. నువ్వు ఇప్పటికే మూడు మామిడి రసాలు తినేశావు. మాకు మిగల్చవా?" అని మరో అమ్మాయి క్రిష లెక్కలేసింది.

గొడవ పెద్దదవుతుండడంతో ఈ విషయాన్ని ఐరా పరుగుపరుగున వెళ్లి వాళ్ల అమ్మమ్మ చెవిలో వేసింది. అమ్మమ్మ చేతులు కడుక్కుని ఒక పెద్ద పళ్లెంలో లడ్డూలను తీసుకుని బయటకు వచ్చింది.

పిల్లల చేతిలో లడ్డూ పెడుతూ "పిల్లలు మీరంతా ఎక్కడెక్కడో ఉంటారు. కేవలం వేసవి సెలవులకు ఇక్కడికి వస్తారు. అవునా, అలాంటి సమయంలో అందరూ ఒక్కటిగా ఉండకుండా ఎందుకు గొడవలు చెప్పండి. మీకు తెలుసుగా కలిసి ఉంటే కలదు సుఖమని" అంటూ వారికి అర్థమయ్యేలా చెప్పింది.

పిల్లలందరూ తప్పు చేసినట్టు ఒకరినొకరు చూసుకుని తలదించుకున్నారు.

"సరే సరే. ఇప్పుడు ముఖాలు వేలాడదీసుకోకండి. తప్పులు అందరూ చేస్తార్రా. మీరే కాదు ఒక మామిడి చెట్టు కూడా తప్పు చేసింది తెలుసా" అంది అమ్మమ్మ పిల్లల దృష్టి మరల్చాలని.

అంతే ఒక్క ఉదుటన పిల్లలందరూ అమ్మమ్మ పక్కన చేరి "అవునా? మామిడి చెట్టు ఏం చేసింది అమ్మమ్మా?" అని ఆరా తీశారు.

అమ్మమ్మ చిన్నగా నవ్వుతూ "చెబుతా చెబుతా. అనగనగా ఒక ఊళ్లో ఓ మామిడిచెట్టు ఉండేది. వేసవిలో మాత్రమే వచ్చే మామిడిపండ్ల కోసం అందరం ఆత్రుతగా ఎదురుచూస్తుంటాం కదా. అందుకే తానే

# కథ

గొప్ప అని, అందరికీ తనంటేనే ఇష్టమని తెగ విర్రవీగేది. ఒకవేళ తాను కాయలు, పండ్లు ఇవ్వకపోతే జనమంతా విలవిలలాడిపోతారని డాబులుపోయింది. మామిడిపండ్లు లేకుంటే జనం ఏం చేస్తారో చూద్దామని ఓ ఏడాది పిందెలు కూడా రాకుండా జాగ్రత్తపడింది. ఆకులు రాలుస్తూ, ఎండిపోయినట్టు వాలిపోయింది. ఇదంతా చూసిన గ్రామస్తులు చెట్టు మోడువారిందని భావించి, ఆ మరునాడు గొడ్డలితో నరికేద్దామని, ఆ స్థానంలో మరో మామిడి మొక్కను నాటాలని అనుకున్నారు. అప్పుడుగానీ మామిడిచెట్టుకు తానెంత తప్పు చేశానో తెలియలేదు. గర్వంతో తన ప్రాణాలపైకే తెచ్చుకుందని గుర్తెరిగి వెంటనే పిందెలు వచ్చేలా చేసింది. దీంతో గ్రామస్థులు చెట్టును నరకకుండా అలానే వదిలేశారు" అని ముగించింది.

పిల్లలంతా "భలే భలే" అంటూ చప్పట్లు కొట్టారు.

"మీరంతా ఈ కథ ద్వారా తెలుసుకున్న నీతి ఏంటి" అనడిగింది అమ్మమ్మ.

"అందరితో మంచిగా ఉండాలి" అన్నారు పిల్లలు ముక్తకంఠంతో.

"అవును సరిగ్గా చెప్పారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలి, గర్వం, ఈర్ష్య మంచివి కావు. ఈ జీవిత పాఠాలను ఎప్పటికీ మర్చిపోవద్దు సరేనా. ఇవి కేవలం కథలు మాత్రమే కాదు మనకు భవిష్యత్తులో ఉపయోగపడే నీతి సందేశాలు" అంటూ అమ్మమ్మ వారి తల నిమిరింది.

**శ్రీమతి మంజీత కుమార్**



# పెద్ద కథ



# ఇచ్చిన మాట

అవంతిక రాజ్యానికి రాజు అనంతగుప్తుడు. అతనికి చంద్రగుప్తుడు అనే కుమారుడు ఉన్నాడు. విద్యాభ్యాసం కొరకు చంద్రగుప్తుణ్ణి గురుకులానికి పంపారు రాజుగారు. గురుకులం నుంచి వచ్చిన వెంటనే చంద్రగుప్తుడుకి రాజ్యభాద్యత అప్పగించాలి అని తండ్రి అనంతగుప్తుడు.. 'తనకి దూరపు చుట్టమైన విక్రమ చక్రవర్తి కుమార్తెతో చంద్రగుప్తుడి వివాహం జరిపించాలి' అని తల్లి రేవతి దేవి ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్నారు. సకలవిద్యాపరంగతుడు అయి అవంతిక రాజ్యానికి వచ్చాడు చంద్రగుప్తుడు. తండ్రి అనంతగుప్తుడు, తల్లి రేవతి దేవి వాళ్ళ మనసులో కోరికలు చంద్రగుప్తుడికి తెలిపారు. చంద్రగుప్తుడు తనకి కొంచెం సమయం కావాలి అని కోరాడు.

కొన్ని నెలల తరువాత అనంతగుప్తుడికి అనారోగ్యం చేయడంవల్ల.. చంద్రగుప్తుడికి పట్టాభిషేకం చెయ్యదలిచారు అనంతగుప్తుడు, మిగతా పెద్దలు. చంద్రగుప్తుడు తండ్రి ఆరోగ్య దృష్ట్యా పట్టాభిషేకాన్ని కాదు అనలేకపోయాడు. రాజ పురోహితుడు వైశాఖమాసములో పట్టాభిషేకానికి ముహూర్తం నిర్ణయించారు.

పట్టాభిషేకానికి ఇంకా మూడు మాసములు వ్యవధి ఉండడంతో 'రాజ్య పర్యటనకు వెళ్ళి వస్తాను' అని తండ్రికి చెప్పి.. మారువేషంలో బయలుదేరాడు చంద్రగుప్తుడు.

రాజ్యంలో పలు చోట్ల తిరుగుతూ ఒక తోటలో చిన్న పూరిగుడిసెలో నివసిస్తున్నాడు చంద్రగుప్తుడు. ఒక రోజు రాత్రి నిద్ర పట్టక తోటలో విహరిస్తున్న చంద్రగుప్తుడికి దూరంగా ఏవో మాటలు వినిపించాయి. ఈ సమయంలో ఇక్కడ ఎవరు ఉన్నారు?, అనుకుంటూ మాటలు వినిపిస్తున్న దిక్కు వైపు నడవసాగాడు. కొంత దూరం వెళ్ళాక ఒక చెట్టు కింద అందమైన అమ్మాయి చిలుకతో మాట్లాడుతుండడం చూసి ' ఎవరు నీవు? ఈ సమయంలో ఇక్కడ ఏమ్ చేస్తున్నావు? అని ప్రశ్నిచ్చాడు చంద్రగుప్తుడు.

'నా పేరు చిత్రంగద. చాలా దూరంనుంచి వచ్చాను ఇక్కడ మా చుట్టాల ఇంటికి' అని సమాధానం ఇచ్చి.. నువ్వు ఎవరు? అని అడిగింది. "నా పేరు చంద్ర. వ్యాపారం చేద్దాము అనుకుని ఈ రాజ్యానికి వచ్చి ఇక్కడ

# పెద్ద కథ



నివసిస్తున్నాను” అని చెప్పాడు చంద్రగుప్తుడు. ఇద్దరు రోజు తోటలో కలుసుకుంటూ ఒకరి అభిప్రాయాలు ఒకరు పంచుకొసాగారు. కొన్ని రోజులకి ఆ పరిచయం ప్రేమగా మారింది.. ఆ ప్రేమకి సాక్ష్యంగా నిలిచింది చిలుక.

రెండు మాసముల తర్వాత “చంద్రగుప్తుడు తోటలో ఉంటున్న సంగతి తెలుసుకుని ఒక రోజు సైనికులు చంద్రగుప్తుడు వద్దకు వచ్చి వెంటనే రాజుగారు మిమ్మల్ని కోటకు తీసుకురమ్మన్నారు” అని చెప్పారు. చంద్రగుప్తుడు ‘ నేను రేపు సూర్యుడు ఉదయించే సమయానికి ఇక్కడకు వచ్చి నిన్ను నాతో తీసుకు వెళతా.. పెళ్ళి చేసుకుంటా. నువ్వు రేపు నాకోసం ఇక్కడే వేచి ఉండు’ అని చెప్పాడుచిత్రాంగదకు.

‘చంద్రగుప్తుణ్ణి సైనికులు కోటకు ఎందుకు తీసుకువెళుతున్నారో? ఏమీ అర్థం కాకపోవడంతో సమాధానం ఇవ్వకుండా మౌనంగా ఉండిపోయింది’ చిత్రంగద. చంద్రగుప్తుడు సైనికులతో కోటకు బయలుదేరాడు.

కోటలోకి ప్రవేశించిన చంద్రగుప్తుడు వెంటనే తన తండ్రి వద్దకు వెళ్ళి తండ్రిగారు ఎందుకు పిలిచారో? అని ప్రశ్నించారు. మహారాజు అనంతగుప్తుడు ‘ రాజుగా రాజ్యభాద్యత చేపట్టేలోపే నీకు వివాహం చెయ్యాలి అన్నది మీ తల్లిగారి కోరిక’ అందుకే మనకు దూరపు చుట్టం అయిన విక్రమ చక్రవర్తి కుమార్తెతో నీకు ఇంకో మూడు రోజుల్లో వివాహం జరిపించుటకు మేము నిశ్చయించాము అని చెప్పారు. ఆ మాటలు విన్న చంద్రగుప్తుడు ‘నేను మీరు చెప్పిన అమ్మాయిని వివాహం చేసుకోలేను. నేను ఒక అమ్మాయిని ఇష్టపడుతున్నాను’ అని చెప్పాడు. ఆ మాటలు విన్న అనంతగుప్తుడు, రేవతి దేవి ఇద్దరు నీ సంతోషమే మాకు ముఖ్యం నీవు ఇష్టపడ్డ అమ్మాయిని ఇక్కడకు తీసుకుని రా మేము నిశ్చయించిన ముహూర్తానికే మీ ఇద్దరి వివాహం జరిపిస్తాము అని చెప్పారు. ఆ మాటలకు చంద్రగుప్తుడు ఎంతో సంతోషంతో తన ఏకాంత మందిరానికి వెళ్ళిపోయాడు.

సూర్యుడు ఉదయించాడు చంద్రగుప్తుడు యువరాజుగా తన సైనిక దళాలతో ఎంతో ఆశగా తోటలోకి వచ్చి చేరుకున్నాడు. తోటాంత తిరిగి తిరిగి వెతక సాగాడు చిత్రంగద కోసం చంద్రగుప్తుడు. కానీ ఎక్కడ కానరాలేదు చిత్రంగద. ‘నేను ఇక్కడే నాకోసం వేచి ఉండమని చెప్పాను కదా చిత్రంగద రాలేదా లేక నేను రావడం ఆలస్యం అయిందా?’ అని తనలో తాను అనుకోసాగాడు చంద్రగుప్తుడు. ఈ పూటకి వెళ్ళి రాత్రికి మేము రోజు కలుసుకునే సమయానికి వచ్చి చూస్తాను అప్పుడు వస్తుంది ఏమో అని అనుకుని కోటకు వెళ్ళిపోయాడు చంద్రగుప్తుడు.

సాయంత్రం అయింది బాగా చీకటి పడింది చంద్రగుప్తుడు మారువేషంలో బయలుదేరి తోటకు చేరుకున్నాడు. చిత్రంగద వస్తుంది ఏమో? అని ఎంతో ఆశగా ఎదురుచూడసాగాడు. చిత్రంగద జాడ లేక మదినిండా ఆలోచనలతో ఎంతో బాధగా కూర్చున్న చంద్రగుప్తుడు వద్దకు ఎగురుకుంటూ ఒక లేఖ వచ్చి చేరింది. లేఖ ఎక్కడనుంచి వచ్చింది ? అని తన చుట్టూ చూసి .. చుట్టుపక్కల ఎవరు లేకపోవడంతో ఆ లేఖను చదవసాగాడు చంద్రగుప్తుడు. అందులో “నేను మీ ప్రేమను పూర్తిగా పొందలేని అభాగ్యురాలిని నన్ను క్షమించండి. మా పెద్దలకు తల వంచి నేను వాళ్ళకు నచ్చిన వివాహం చేసుకోక తప్పట్లేదు. మీరు నన్ను మరిచిపోయి వేరే అమ్మాయిని వివాహం చేసుకుంటాను అని నాకు మాట ఇవ్వాలి. అప్పుడే నేను మనశ్శాంతిగా ఉండగలను” అని రాసుంది. ఆ లేఖను చదివిన చంద్రగుప్తుడు నీకు మాట ఇస్తున్న నేను వేరే అమ్మాయిని తప్పకుండా వివాహం చేసుకుంటా అని మనసులో నిశ్చయించుకుని కోటకు వచ్చి తన తల్లితో మీకు నచ్చిన అమ్మాయిని నేను వివాహం చేసుకుంటాను వెంటనే వివాహ పనులు మొదలుపెట్టండి అని చెప్పి తన ఏకాంత మందిరానికి వెళ్ళిపోయాడు. ఆ మాటకు రేవతి దేవి ఎంతో సంతోషించి వెంటనే విక్రమ చక్రవర్తిని పిలిపించి.. వివాహ కార్యక్రమాలు ఎంతో ఘనంగా చేయసాగింది.

అంగరంగవైభవంగా చంద్రగుప్తుడి వివాహం జరిగింది. వివాహానంతరం చంద్రగుప్తుడు మహారాజుగా పథాభిషిక్తుడు అయ్యి అవంతిక రాజ్యానికి రాజుగా బాధ్యతలు స్వీకరించాడు. విక్రమ చక్రవర్తి కుమార్తె పట్టపురాణిగా కోటలో అడుగుపెట్టింది. వివాహానంతరం చంద్రగుప్తుడు తన రాణితో కులదైవం గుడికి బయలుదేరాడు. గుడిలో శివుడికి అభిషేకం చేసేటప్పుడు రాజగురువు నూతన వధువరుల పేర్లు చదివారు. వధువు పేరు విన్న చంద్రగుప్తుడు ‘నా పట్టపురాణి పేరు చిత్రాంగద

# పెద్ద కథ



నా?నా ప్రియురాలు పేరు కూడా చిత్రంగద.. ఆ చిత్రాంగద ఈ చిత్రంగద ఇద్దరు ఒకటే అయివుంటారా?' అనే ఆలోచనలో పడి.. తనను ఎలాగైనా చూడాలి అని తలిచి గుడి దగ్గర మొదలు పెట్టి కోటకు చేరుకునేవరకు చాలా ప్రయత్నాలు చేసాడు..కానీ వీలు కాలేదు.

కోటకు చేరుకున్నారు ఇద్దరు. చంద్రగుప్తుడు తన ఏకాంత సమయంలో తన రాణిగారి ఏకాంత మందిరానికి చేరుకుని తనను చూడదలిచి బయలుదేరాడు. రాజుగారి రాక గురించి తెలుసుకున్న రాణి అలంకరించుకుని ఎదురుచూడసాగింది.


రాజుగారికి తమ ఉద్యానవనంలోకి ఒక మాటలాడే చిలుక వచ్చింది అనే వార్త వినిపించింది. చంద్రగుప్తుడు ఆ చిలుక నా చిత్రంగద చిలుకే అయ్యుంటుంది అనుకుని అటుగా అడుగులు వేస్తూ వెంటనే ఉద్యానవనం వైపుకి బయలుదేరాడు. ఉద్యానవనంలో చిలుకను చంద్రగుప్తుడు చూసి గుర్తుపట్టి చిలుకను చూడడానికి వచ్చిన  అందరిని అక్కడనుండి పంపించేసి..  "చిత్రంగద ఇప్పుడు ఎక్కడ ఉన్నాది? అని అడిగాడు." చిలుక "ఈ కోటలోనే పట్టపురాణిగా ఉంది చిత్రంగద అని చెప్పింది." చంద్రగుప్తుడు తనలో తానే ఆనందిస్తుండగా.. చిలుక " చంద్ర ఈ వేషం ఏమిటి? నువ్వు ఇక్కడ ఏమ్ చేస్తున్నావు?" అని అడిగింది. ఏమీ లేదు నా చిత్రంగద కోసం వెతుకుతూ ఈ వేషంలో రాజ్యంలో తిరుగుతున్న" అని చెప్పాడు. ఆ మాటలు విని తన స్నేహితురాలి దగ్గరకు వెళ్ళిపోయింది చిలుక.

రాణిగారిని చూడడానికి రాజుగారు వస్తున్నారు అని చెలికత్తెలు తెలిపారు. రాజుగారి అడుగుల చప్పుడు వినిపించి కూర్చున్న చోటు నుంచి లేచి నిలబడిన చిత్రంగదకు తను ప్రేమించిన వ్యక్తి ఎదురుగా వచ్చి నిలబడ్డాడు. చిత్రంగద "నువ్వు ఇక్కడకు ఎలా వచ్చావు? ఎందుకు వచ్చావు?" అని అడిగింది. నీకోసమే వచ్చాను అని బదులిచ్చాడు  ప్రియుడు. నా కోసం నువ్వు వస్తే " నేను రాసిన లేఖకు అర్థం ఏమిటి? నువ్వు ఆ లేఖ చదివి నాకు ఇచ్చిన మాట ఏమైంది? అని నిలదీసి అడిగింది చిత్రంగద. నేను నా ప్రియురాలికి ఇచ్చిన మాట పైన నిలబడ్డాను. నా భార్యను నా ప్రియురాలికి చూపించడానికే ఇక్కడకు వచ్చాను అని చెప్పాడు ప్రియుడు. అలాగ నీ భార్య ఎక్కడ ఉంది చూపించు? అని అడిగింది చిత్రంగద. నాతోరా అని పిలిచి తనను గదిలో ఉన్న దర్పణం వద్దకు తీసుకు వెళ్ళి చూడు నా భార్యను అని చెప్పాడు ప్రియుడు.  దర్పణంలో తనని తాను చూసుకుని "నువ్వు కాదు మీరు" అని అడిగింది చిత్రంగద. అవును అని బదులిచ్చాడు చంద్రగుప్తుడు.

తన ప్రియుడే తన భర్త అని తెలుసుకున్న చిత్రంగద " నన్ను క్షమించండి నేను పెద్దల మాటలకు తలవంచక తప్పలేదు " అని చెప్పింది. నేను నా ప్రియురాలికి ఇచ్చిన మాట కోసం పెళ్ళి చేసుకోవడం వల్ల నాకు మంచి జరిగింది హమ్మయ్య అని అన్నాడు చంద్రగుప్తుడు. ఇంతలో చిలుక వచ్చి చిత్రంగద భుజాలపై వాలి "నిజమైన ప్రేమ జంటను ఆ భగవంతుడు ఎల్లప్పుడూ కలుపుతాడు" అని చెప్పింది. అవును నిజమే అని ప్రేమికులు ఇద్దరు పూర్తిగా ప్రేమలో మునిగిపోయారు.

**ఆశా పద్మిని గంటి**

# చిరంజీవులు






## అల్లూరి సీతారామరాజు!

1897 జూలై 4. ఉదయం సూర్యకిరణాలు పచ్చని పొలాలపై మెరుస్తుతున్నాయి. పాండ్రంగి గ్రామం లో ఒక చిన్న ఇల్లు… ఆ ఇంట్లో ఒక శిశువు అప్పుడే పుట్టి ఏడుస్తున్నాడు.

ఆ శిశువు ఏడుపే కొన్ని వేల మన్యంగిరిజనుల గుండె మంటలను చల్లార్చినది.

“పేరు ఏమి పెడదాం?” అని తల్లి సూర్యనారాయణమ్మ మృదువుగా అడిగింది.

“రామరాజు…” అని తండ్రి వెంకట రామరాజు ఆనందంగా అన్నాడు.

చిన్నప్పటి నుంచి అతడిని “చిట్టిబాబు” అని పిలిచేవారు. కానీ ఆ బాలుడి కళ్ళలో ఉన్న గంభీరతమాత్రం వయసును మించినది.

అది 1908 సంవత్సరం. రాజమండ్రి వీధుల్లో ఒక రాత్రి వర్షం పడుతోంది. ఆ వర్షం చిట్టిబాబు జీవితంలో ఒక పెద్ద చీకటిని తీసుకు వచ్చింది.తండ్రి కలరాతో మరణించాడు.

ఆ రాత్రి…. “నువ్వే ఇప్పుడు మా బలం బాబూ…” అంటూ తల్లి కన్నీళ్లు తుడుచుకుంటూ అతని తల నిమిరింది.

చిట్టిబాబు ఏమీ మాట్లాడలేదు. కానీ ఆ క్షణం అతని మనసు ఒక నిశ్శబ్ద ప్రతిజ్ఞ చేసింది.

1909 నుండి 1915 వరకు…. భీమవరం…రాజమండ్రి…. కాకినాడ… విశాఖపట్నం…

అతని జీవితం ఒక నిరంతర ప్రయాణం.

అతను పాఠశాల జీవితంసాఫీగా సాగలేదు.అతనికి పుస్తకాల కన్నా, జీవితం నేర్పిన పాఠాలు ఎక్కువ.

అడవులు అతనికి గురువులు అయ్యాయి.

అలాగే తుని దగ్గర కొండల్లో తిరుగుతూ అతను గిరిజనుల జీవితాన్ని దగరగా చూశాడు.

# చిరంజీవులు



ఎక్కడ చూసినా ఆకలి... దోపిడీ...బాధ...రామరాజు గుండెకరిగి పోయింది.

ఒక రోజు ఒక గిరిజన వృద్ధుడు, "బాబూ! మేము బ్రతకడం లేదు ... బ్రతుకుతో పోరాటం చేస్తున్నాం." అన్నాడు

ఆ మాటలు రామరాజు హృదయంలో గుచ్చుకున్నాయి.

1916 సంవత్సరం. అతను ఉత్తర భారత యాత్రకు బయలుదేరాడు. వారణాసి లో గంగానది నిశ్శబ్దంగా ప్రవహిస్తోంది.

కానీ ఆ నిశ్శబ్దంలో గొప్ప శక్తి ఉంది. రామరాజు ఘాట్ పై నిలబడి నీటిని చూస్తున్నాడు.

ఒక సన్యాసి అతని పక్కన నిలబడ్డాడు.

"ఏమి వెతుకుతున్నావు?"

"నిజం," అన్నాడు రామరాజు.

"దాన్ని కనుగొంటే?"

"దాని కోసం జీవిస్తాను."

సన్యాసి చిరునవ్వు నవ్వాడు.

"అప్పుడు... దాని కోసం చనిపోవడానికీ సిద్ధంగా ఉండు."

ఆ మాటలు అతనికి పరీక్షలా మారాయి. అక్కడి నుండి కొండలూ ,కొనలూ,నదులు,అరణ్యాలు తిరిగి,తిరిగి,స్వస్థలానికి వచ్చాడు ...కానీ పూర్వపు చిట్టిబాబుగా కాదు.

ఆ యాత్ర అతనిని పూర్తిగా మార్చింది.

ఆయుర్వేదం ,జ్యోతిష్యం ,యోగం నేర్చుకున్నాడు. ధ్యానం చేశాడు. ఆయుధ విద్యలు అభ్యసించాడు.

1917–1918 మధ్యకాలం... కృష్ణదేవిపేట పరిసర ప్రాంతాల్లో అతను గిరిజనుల మధ్య జీవించాడు.

అక్కడి గూడెం ప్రజలకు వైద్యం చేశాడు.పిల్లలకు పాఠాలు చెప్పాడు.వారి బాధలు విన్నాడు.

గిరిజనులు అతన్ని చూసి, "రాజు వచ్చాడు..మన సామి,మనదొర వచ్చాడు ...మన రక్షకుడు వచ్చాడు!"

అని గౌరవంగా అనేవారు.అదేసమయంలో అనగా 1920ల ప్రారంభంలో బ్రిటిష్ పాలన క్రూరంగా మారింది.

అటవీ చట్టాలు....బలవంతపు కూలి... అవమానాలు... దోపిడి ..పేదల పట్ల అత్యాచారాలు బాగా సాగుతున్నాయి.

ఒక రోజు ఒక గిరిజన యువకుడు, "రాజూ! ఎంతకాలం ఇలా భరిస్తాం?" కోపంతో అన్నాడు.

రామరాజు కళ్ళలో అగ్ని ని కురిపిస్తూ "ఇంకెంతో కాలకాదు ."అన్నాడు

అది 1922 ఆగస్టు 22 రాజు నేతృత్వం లో చింతపల్లి పోలీస్ స్టేషన్ పై దాడి జరిగింది.

చీకటి రాత్రి. భారీ వర్షం.గిరిజన యోధులు నిశ్శబ్దంగా ముందుకు సాగుతున్నారు.

"గుర్తుంచుకోండి, "ఎవరికీ హాని చేయకండి... మనకు కావలసింది ఆయుధాలు మాత్రమే." అన్నాడు రాజు,

కొన్ని క్షణాల్లోనే దాడి పూర్తైంది.ఆయుధాలు స్వాధీనం అయ్యాయి.

అక్కడే రికార్డు పుస్తకంలో, "దేశ స్వాతంత్ర్యానికి... ఆయుధాలు మేము తీసుకున్నాం."అంటూ రామరాజు సంతకం చేశాడు. తర్వాత వరుసగా. రంపచోడవరం... అడ్డతీగల... ప్రాంతాలలో దాడులు

బ్రిటిష్ అధికారులు ఆశ్చర్యపోయారు.

ఒక అధికారి కోపంతో, "ఈ యువకుడు ఎవరు?!" అంటూ కళ్లెర్ర జేశాడు.

మరో అధికారి, "అతను సాధారణ వ్యక్తి కాదు...అతను ఒక విప్లవ యోధుడు !" సమాధానం ఇచ్చాడు

1923 సంవత్సరంలో అడవుల్లో గెరిల్లా యుద్ధం కొనసాగింది.

రాజు తన అనుచరులతో, "మనకు పెద్ద సైన్యం లేదు... కానీ మనకు అడవులు ఉన్నాయి. అదే మన బలం."అన్నాడు.



# చిరంజీవులు



అతని మాటల్లో ధైర్యం, అతని కళ్ళలో విశ్వాసం, అతని అనుయాయులకు స్ఫూర్తి.

కానీ కాలం మారింది.

1924 ఏప్రిల్. బ్రిటిష్ ప్రభుత్వం ప్రత్యేక అధికారిని పంపింది.అతనే రూథర్‌ఫర్డ్.

కొయ్యూరు పరిసరాల్లో భయం వ్యాపించింది.

ఒక రోజు గ్రామ సభలో ప్రజలను, "రామరాజు ఎక్కడున్నాడో చెప్పకపోతే... మీ అందరినీ కాల్చేస్తాం!" బ్రిటిష్ అధికారి హెచ్చరించాడు

ఆ రాత్రి... రామరాజు ఒంటరిగా కూర్చున్నాడు.

అతని ముందున్నది..ప్రజల ప్రాణాలు. "నా వల్ల వాళ్లు బాధపడకూడదు..." తనతో తానే అనుకున్నాడు.

మరుసటి రోజు——1924 మే 7.

ఒక పశువుల కాపరి ద్వారా అతను తనఉనికిని తెలియజేశాడు.

నది ఒడ్డున స్నానం చేస్తున్నప్పుడు... బ్రిటిష్ సైన్యం అతన్ని చుట్టుముట్టింది.

ఒక సైనికుడు, "లొంగిపో!" కేక వేసాడు

రామరాజు, "నేను నా ప్రజల కోసం వచ్చాను...." చిరునవ్వు నవ్వాడు.

అతన్ని చెట్టుకు కట్టేశారు.

ఒక బ్రిటిష్ అధికారి, "నీ చివరి కోరిక ఏమిటి?" అడిగాడు

రామరాజు ,"నా దేశం స్వతంత్రం కావాలి." అంటూ గర్జించాడు.

గన్ పేలింది. అడవి కన్నెరు కార్చింది. ఆకాశం మూగబోయింది.

1924 మే 8. అతని శరీరాన్ని దహనం చేశారు.అతని భస్మాన్ని సమీప నదిలో కలిపారు.

కానీ..ఆ రోజు రామరాజు చనిపోలేదు.గిరిజనుల గుండెల్లో "రాజు ఇంకా బ్రతికే ఉన్నాడు.."

ఏళ్ళు గడిచినా ప్రజలు అతన్ని శివాజీలా.. రాణా ప్రతాప్‌లా... గుర్తుచేసుకున్నారు.

ఎందుకంటే అతను 27 ఏళ్ల వయసులో అడవిని ఆయుధంగా చేసుకొని బ్రిటిష్ సామ్రాజ్య పునాదులను పెకిలింపజేసి వారిని గడగడలాడించి, వారికి సింహ స్వప్నం లా మారిన మన్యం వీరుడు మాత్రమే కాదు. అతను ఒక సంగ్రామ జ్వాల, ఒక రణ నినాదం.

భారత మాత దాస్య శ్రూంఖలాలను ఛేదించడానికి తన తనువును అర్పించిన త్యాగధనుడు.

నేటి మన మువ్వన్నెల జెండా అంబరాన్ని తాకడం లో తన వంతు కృషిని, త్యాగాన్ని గావించిన ఆ తెలుగు దీప్తి మన అందరికీ స్ఫూర్తి.

.....................

**కుంతి**

**(కె.కౌండిన్యతిలక్)**

# అక్బర్-బీర్బల్ కథలు



## సామంతరాజు

ఒక సారి ఒక సామంతరాజు బీర్బల్ తెలివితేటల గురించి విని ఆయనని చూడాలని ఒక రైతు వేషం ధరించి గుర్రం మీది రాజధాని వైపు బయలుదేరాడు.దారిలో ఒక కుంటి వ్యక్తి రహదారులను సహాయమడుగుతూ కనిపించాడు. సామంతరాజు జాలి పడి ఆ వ్యక్తికి సహాయం చేయాలని

నిశ్చయించుకున్నాడు. ఆగి ఆ కుంటి వ్యక్తిని పలకరించాడు. అతను రాజధాని వెళ్ళాలని చెప్పాడు. సామంతరాజు వెంటనే కుంటి వ్యక్తిని గుర్రం యెక్కించి తను నడవ సాగాడు.

రాజధాని చేరాక ఆ కుంటి వాడు దిగడానకి ఇష్టపడలేదు. కేకలూ అరుపులూ మొదలపెట్టాడు. సామంతరాజు నిర్ఘాంతపోయి చూస్తుండగా చుట్టూర పది మంది చేరారు.

కింటివాడు చేరిన జనానికి తనదే గుర్రమని, ఆ రైతు వేశం లో వున్న సామంతరాజును కేవలం అతని పనివాడని చెప్పాడు. సామంతరాజు, కాదు, గుర్రం అతనిదని, సహాయం చేస్తే ఇలా ఇరుక్కున్నట్టు చెప్పాడు.

ఇద్దరు కలిసి అక్బర్ చక్రవర్తి దర్బారుకి న్యాయంకోసం వచ్చారు.అక్బర్ బీర్బల్ను న్యాయం చెప్ప మన్నాడు.

బీర్బల్ గుర్రాన్ని గుర్రపుశాలలో కట్టేయమని ఆదేశించి, వీళ్ళిద్దరిని మరునడు మళ్ళి దర్బారుకి రమ్మన్నాడు.

తెల్లవారింది. ఇద్దరు దర్బారులో హాజరయ్యారు. బీర్బల్ ఇద్దరిని గుర్రపుశాలకి తీసుకువెళ్ళి, కుంటాడిని, "నీ గుర్రం తీసుకో", అన్నాడు.

అక్కడ అన్ని గుర్రల మధ్య తనదని వాదించిన గుర్రం తెలుసుకోలేక, బిక్క మొహం వేశాడు.అదే సామంతరాజు వెంటనే తన గుర్రాన్ని గుర్తుపట్టేడు. గుర్రం కూడ యజమానిని చూసి సంతోశంగా సెకిలించింది.

వెంటనే బీర్బల్ కుంటాడిని శిక్షించమని, గుర్రానికి అసలు యజమాని సామంతరాజు అని, అక్బర్ కి నివేదించాడు.సామంతరాజు ఎంతో సంతోశంతో తనెవరో చెప్పి బీర్బల్ని ప్రశంసించి మళ్ళి తన రాజ్యానికి బయలుదేరాడు.★★★




# నేషనల్ సైన్స్ సెంటర్, ఢిల్లీ

డిల్లీలో ఉన్న నేషనల్ సైన్స్ సెంటర్ సైన్స్ పట్ల ఆసక్తి ఉన్న పిల్లలు విహరించేందుకు ఓ ఉత్తమమైన గమ్యస్థానమని చెప్పాలి. ఈ మ్యూజియంలో డైనోసార్ గ్యాలరీ, ఫన్ సైన్స్ లైబ్రరీ, ఇన్ఫర్మేషన్ రివల్యూషన్ గ్యాలరీ, ప్రీ–హిస్టారిక్ గ్యాలరీ, హ్యూమన్ బయాలజీ గ్యాలరీ వంటి అనేక అంశాలు ఉన్నాయి. ఇంకా 3D షోలు, మేజ్ ఆఫ్ మిర్రర్స్, పెద్ద డైనోసార్‌ల మాట్లాడే బొమ్మలు కూడా ఉన్నాయి. ఇవి చూడటానికి నిజంగా ఎంతో సరదాగా ఉంటాయి. పిల్లల్ని ఎంతగానో ఆకట్టుకుంటాయి.

నేషనల్ సైన్స్ సెంటర్ అనేది నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియమ్స్ యొక్క ఉత్తర మండల ప్రధాన కార్యాలయం. రాజీవ్ గాంధీ అధికారంలోకి రావడంతో విజ్ఞాన శాస్త్ర ప్రాచుర్యానికి కొత్త ఊపు వచ్చింది. కోల్‌కతా, బెంగళూరు మరియు ముంబైలలో అప్పటికే సైన్స్ సెంటర్లు పనిచేస్తుండటంతో, దేశ రాజధాని అయిన ఢిల్లీలో ఉత్తరాన ఒక పెద్ద కేంద్రం అవసరం ఏర్పడింది, మరియు 1984లో పనులు ముమ్మరంగా ప్రారంభమయ్యాయి. దీనిని 9 జనవరి 1992న అప్పటి భారత ప్రధాని పి.వి. నరసింహారావు ప్రారంభించారు. ఇది ఢిల్లీలోని పురానా ఖిలాకు ఎదురుగా, భైరాన్ రోడ్డులో, ప్రగతి మైదాన్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ యొక్క గేట్ నెం. 1 మరియు 2 మధ్య ఉంది. ఈ భవనాన్ని ప్రముఖ భారతీయ వాస్తుశిల్పి అచ్యుత్ కన్విందే రూపొందించారు

మ్యూజియంలో ఏడు శాశ్వత గ్యాలరీలు ఉన్నాయి. పై అంతస్తు నుండి, ఇవి వరుసగా: అక్టోబర్ 2009లో ప్రారంభించబడిన మన సైన్స్ మరియు టెక్నాలజీ వారసత్వం; మానవ జీవశాస్త్రం; భూమి చరిత్ర; రాజీవ్ గాంధీ బహుమతిగా ఇచ్చిన పెన్నీ–ఫార్తింగ్ సైకిల్ మరియు అనేక ఇతర ఇంటరాక్టివ్ ప్రదర్శనలను కలిగి ఉన్న ఫన్ సైన్స్; సమాచార విప్లవం; అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు; మరియు డిసెంబర్ 2010లో ప్రారంభించబడిన నీరు, జీవన అమృతం.

# విహారి













# నాణాల గంప

శ్రీకృష్ణదేవరాయలకు తన మంత్రి తెనాలి రామలింగడి తెలివి, చతురతను పరీక్షించాలని ఎప్పుడు కోరికగా ఉండేది.

ఒకసారి రామలింగడి తెలివిని మెచ్చి రాజు ఒక గంప నిండా బంగారు నాణేలను బహుమతిగా ఇచ్చాడు. బంగారు నాణేలు గంప నిండా ఉండటంతో ఏమాత్రం కుదుపు వచ్చినా గంపలోని పైనున్న నాణేలు కింద పడతాయి. పైగా ఆ గంప చాలా బరువుగా ఉంది.

ఎవ్వరూ ఆ గంపను మోయలేరు. దాంతో మిగిలిన సభికులు రాజుగారు రామలింగడిని తెలివిగా ఇరికించారని సంతోషించారు. రామలింగడు ఆ గంపను లేపడానికి ప్రయత్నించగా అది కనీసం కదలనైనా లేదు.

కొద్ది సేపు ఆలోచించిన రామలింగడు తన తలపాగాను తీసి నేలపై చాపలాగా పరిచి అందులో కొన్ని నాణేలను పోసి మూట కట్టాడు. కొన్ని నాణేలను తన జేబుల్లో నింపుకుని, మూటను వీపు మీద వేసుకుని, వెలితి పడిన గంపను నెత్తిన పెట్టుకుని నడవడం మొదలుపెట్టాడు. రామలింగడి సమయస్ఫూర్తికి ఆశ్చర్యపోయిన రాజు "శభాష్ రామలింగా! శభాష్!" అంటూ మెచ్చుకోసాగాడు. రాజుగారి వైపు తిరిగిన రామలింగడు వినయంగా తలవంచి నమస్కరించిగానే అతని జేబుల్లోని నాణాలు బరువుకు నేలమీద పడిపోయాయి. వాటి చప్పుడు సభంగా మార్మోగింది. అంతే సభంతా నవ్వులతో నిండిపోయింది. రామలింగడి తొందరపాటుకు అంతా నవ్వసాగారు.

దాంతో గంపను, మూటను కిందపెట్టి రామలింగడు ఆ జారి పడిపోయిన నాణేల కోసం సభంతా వెతకసాగాడు. పడుతూ, లేస్తూ ఏరుకోవడం చూస్తున్న సభికులకు ఎంతె తమాషాగా అనిపించింది. అందరు తలోమాట అన్నారు.

"ఎంత దురాశపరుడు" అన్నాడు ఆస్థాన పూజారి. "గంపెడు నాణేలున్నా కిందపడిన రెండు మూడు నాణేల కోసం వెతుకుతున్నాడు" అన్నాడు సేనాధిపతి. "అదిగో ఆ స్తంభం వెనకాల ఒకటి, రాజు గారి సింహాసనం పక్కన ఒకటి" అనుకుంటూ సభంతా పరిగెత్తుతూ కింద పడిన నాణేలను ఏరసాగాడు రామలింగడు.


# తెనాలిరామకృష్ణ కథలు

ఈ దృశ్యం చూసిన ఒక మంత్రి రాయలవారి దగ్గర కొచ్చి ఆయన చెవిలో "ఇలాంటి సిగ్గుమాలిన వ్యక్తిని నేనింతవరకూ చూడలేదు" అంటూ రామలింగడిని ధూషించసాగాడు.

రామలింగడు నాణేలన్నీ ఏరిన తర్వాత రాజు "రామలింగా! నీకు గంపెడు నాణేలను ఇచ్చాను కదా! మరి ఎందుకింత దురాశ, కిందపడిన కొన్ని నాణేల కోసం వెతికావు? అన్నారు.

"రాజా! ఇది దురాశ కాదు, కిందపడిన నాణేలపై కూడా మీ బొమ్మ మీ పేరు రాసి ఉంది కదా! ఇలా అందరూ నడిచే చోటపడి, ఎవరైనా తొక్కితే అది నేను సహించలేను. కాబట్టే నేను అంత అదుర్దాగా వాటిని ఏరి వేశాను" అని చెప్పడంతో సభంతా మూగబోయింది.

రాయలవారు ఆనందంతో సింహాసనం దిగివచ్చి రామలింగడిని కౌగిలించుకున్నారు. అతనికి మరో గంపెడు బంగారు నాణేలను బహుమతిగా ఇచ్చాడు.







## ఆర్థిక శాస్త్రం



# పిల్లలకు డబ్బు విలువ నేర్పుదాం

బట్టని, పార్వతి కత్తిరించిందా, కత్తెర కత్తిరించిందా?

చొక్కాని, పార్వతి కుట్టిందా, సూది కుట్టిందా? ఆలోచించారా?

“ఇవేం ప్రశ్నలు? ఇంత చిన్న ప్రశ్నలా?” అనుకుంటున్నారా?

నిజమే, ఇవి చాలా చిన్న ప్రశ్నలే. కానీ, వీటి జవాబులు ఎంతో పెద్ద వాళ్ళకి కూడా తెలియవు. మహా మహా మేధావులకు కూడా తెలియవు. వెనకటి కాలంలో అయితే, అసలే తెలియవు. ఇప్పటి రోజుల్లో అయితే, కొందరికే తెలుసు గానీ, అందరికీ తెలి యవు.

బట్టని కత్తిరించే పని చేసింది పార్వతే, కత్తెర కాదు. అలాగే, చొక్కాని కుట్టే పని చేసింది కూడా పార్వతే, సూది కాదు. పార్వతి, తన పనుల్లో, కత్తెరనీ, సూదినీ, తన పనిముట్లుగా వాడుకుంది. పని చేసింది మాత్రం పార్వతే.

కానీ తెలివి తక్కువ వాళ్ళు ఏమంటా రంటే:

“ పనిముట్లు కూడా పని చేస్తాయి. ఏ పని అయినా మనుషులతో పాటు పనిముట్లు కూడా చేస్తాయి” అంటారు. అంటే, దీన్ని బట్టి చొక్కా సంగతి మనం ఎలా అర్థం చేసుకోవాలని వాళ్ళు అంటారు? బట్టని కత్తిరించే పని, పార్వతీ కత్తెరా కలిసి చేశాయి. చొక్కాని కుటే పని కూడా పార్వతీ సూదీ కలిసి చేశాయి. ఇలా అర్థం చేసుకోవాలి” అంటారు వాళ్ళు. కానీ, అలా అర్థం చేసుకుంటే, అది పూర్తిగా తప్పు.

ఏ పని అయినా జరిగిందంటే, దాన్ని చేసేది మనుషులే. దాన్ని చెయ్యడానికి పనిముట్లు కావాలి. పనిముట్లు అనేవి, పని చేసే మనుషుల చేతుల్లో, ఆ పని జరగడా నికి ఉపయోగపడతాయి. అవి, అవసరం అవుతాయి. కానీ అలా అవసరమవడం అంటే, ఆ పనిముట్లు కూడా మనుషుల్లాగే పనిచేస్తాయని కాదు. కత్తెరని, కింద పెట్టేసి దూరంగా కూర్చుంటే, కత్తెరే లేచి బట్టని కత్తిరిస్తుందా? మనిషి పట్టుకుంటే గానీ కత్తెర కదలదు. మనిషి కదిలిస్తేనే కత్తెర కదులుతుంది. అంటే, పని చేసేది మనిషే, కత్తెర కాదు.

అయితే, ఒక ప్రశ్న : కత్తెర లేకుండానే

బట్టని కత్తిరించే పని పార్వతి తన చేతుల తోనే చెయ్యగలదా?

# ఆర్థిక శాస్త్రం

చెయ్యలేదు. పని జరగాలంటే పనిముట్లు కూడా వుండాలని చెప్పుకున్నాం కదా?

ఏ పని జరగాలన్నా, పని చేసే మనిషీ ఉండాలి, ఆ పని కోసం అవసరమయ్యే పనిముట్లూ వుండాలి. రెండూ వుండాలి. రెండూ వుండాలి కదా అని, రెండూ పని చేస్తాయి అనుకోకూడదు. పని చేసేది మనుషులే. పనిముట్లు కాదు.

కత్తిరించే పనే కాదు, కుట్టు పని అయినా అంతే. చొక్కాని కుట్టింది పార్వతే గానీ, సూది కాదు. సూదిని ఒక చోట పడేస్తే, అదే లేచి, దారాన్ని ఎక్కించుకుని చొక్కాని కుడుతుందా? అలా జరగదు కదా? మనిషి తీసుకుంటేనే సూది మనిషి చేతిలోకి వస్తుంది. సూది లోకి దారం ఎక్కించడమూ, దానితో చొక్కాని కుట్ట డమూ, ఆ పనులన్నీ మనిషి చేసేవే గానీ, సూదీ దారం చేసేవి కాదు.

అయితే, సూది లేకుండానే పార్వతే తన చేతులతో, దారాన్ని బట్టలోకి ఎక్కించదు. సూది లేకపోయినా, ఒక తుమ్మ ముల్లో, చిన్న చీపురు పుల్లో అయినా వుండాలి. ఒక ముల్లు తోనే బట్టని కుడితే, అప్పుడు ఆ ముల్లే పనిముట్టు అవుతుంది. అలాంటి ఏ పనిముట్టూ లేకుండా పార్వతే, తన చేతులతోనే, చొక్కాని కుట్టలేదు. అంటే, ఆ పని జరగాలంటే, దానికి అవసరమయ్యే ఏదో ఒక పనిముట్టు వుండి తీరాలన్న మాట.

పనిచేసే మనిషి లేకపోయినా పని జర గదు, పనిముట్లు లేకపోయినా పని జర గదు. కానీ, ఏ పని జరగాలన్నా, ఆ పని చేసేది మనుషులే గానీ, పనిముట్లు కాదు. అంటే, ‘ పనిముట్లు కూడా పని చేస్తాయి’ అనే మాట తప్పన్నమాట. ఈ విషయం సరిగా అర్థం చేసుకుంటేనే, తర్వాత చూడ బోయే విషయాలు సరిగా అర్థమవుతాయి. ఇప్పటి వరకూ చొక్కా సంగతే చూశాం. ఇంకో వస్తువు సంగతి కూడా చూద్దామా? ‘కుర్చీ’ సంగతి చూద్దాం. కుర్చీ కూడా ఒక వస్తువే కదా? దాన్ని మనుషులే చేస్తారు గానీ, వాన చినుకు బ్లాగ కుర్చీలు ఆకాశం లోనించి వూడిపడవు –కదా? కాబట్టి, ఇంకో వస్తువుగా కుర్చీ సంగతి చూద్దాం.

కుర్చీని చెయ్యాలంటే, దాని కోసం ఏం కావాలి? కుర్చీకి ముడి పదార్థం ఏమిటి? కుర్చీని దేనితో చేస్తారో అదే దానికి ముడి పదార్థం. అదే కుర్చీగా మారుతుంది.

కుర్చీని చెక్కతో చెయ్యవచ్చు, రేకుతో చెయ్యవచ్చు. వెదురుతో చెయ్యవచ్చు, ప్లాస్టిక్ చెయ్యవచ్చు, ఇంకా ఎన్ని రకా లుగా అయినా చెయ్యవచ్చు.


మనం, చెక్క కుర్చీ సంగతే చూద్దాం. చెక్కే, కుర్చీగా మారితే, అప్పుడు చెక్క ముడి పదార్థం. అంతే కదా? ముడి పదార్థా లుగా ఇంకా కొన్ని కావాలి. మేకులూ, జిగురూ కూడా కావాలి. మేకులు, చెక్క ముక్కల్లోకి దిగిపోయి, ఆ ముక్కల్ని బిగించి వుంచుతాయి. జిగురు, చెక్క ముక్కల్ని గట్టిగా అంటించి వుంచుతుంది. ఆ మేకులూ, ఆ జిగురూ కూడా, కుర్చీలోనే వుండిపోతాయి. కాబట్టి, అవి కూడా ముడి పదార్థాలే. అవన్నీ కలిసే కుర్చీ అవుతాయి. కుర్చీకి రంగు కూడా వేస్తే, అది కూడా కుర్చీకి అంటుకుని వుండిపోతుంది కాబట్టి, అది కూడా ముడి పదార్థమే. రంగు వెయ్యని కుర్చీ అయితే, రంగు సంగతి అనవసరం. అది అక్కర లేదు.

★★★★



సుమబాల
పిల్లల మాస పత్రిక

# రోబో తో రోబో






హాలీవుడ్ సూపర్ స్టార్ విల్ స్మిత్ నటించిన 'ఐ రోబోట్' సినిమాలో మనుషులు అన్ని పనుల కోసం రోబోలను ఉపయోగిస్తూ ఉంటారు. ప్రతీ ఇంట్లో టీవీ ఉన్నట్లు.. ఓ రోబో పని మనిషి కూడా ఉంటుంది. రోబోలు తమ యజమానుల ఇళ్లలో అన్ని పనులు చేస్తుంటాయి. పెంపుడు కుక్కలను వాకింగ్‌కు కూడా తీసుకెళుతుంటాయి. అచ్చం ఈ సినిమాలోలాగే నిజ జీవితంలోనూ ఓ సంఘటన చోటుచేసుకుంది. ఓ హ్యూమనాయిడ్ రోబోట్.. రోబో కుక్కతో వాకింగ్‌కు వెళ్లింది. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చైనాకు చెందిన 4 అడుగుల 3 అంగుళాల పొడవున్న యూనీట్రీ జీ1 హ్యూమనాయిడ్ రోబోట్.. యూనీట్రీ గో2 రోబోట్ కుక్కతో రోడ్డుపై వాకింగ్ చేస్తోంది. కుక్క మెడలో ఉన్న తాడును రోబో మనిషి పట్టుకోగా.. మనిషి పక్కన రోబో కుక్క నడుస్తూ ఉంది. రోడ్డుపై వెళుతున్న జనం ఎంతో ఆసక్తిగా ఆ రోబోలను చూస్తూ ఉన్నారు. కొంతమంది వీడియోలు, ఫోటోలు కూడా తీసుకున్నారు. 23 సెకన్ల ఆ వీడియో పలు సోషల్ మీడియా ప్లాట్ ఫామ్‌లలో మిలియన్ల కొద్దీ వ్యూస్, లక్షల్లో లైక్స్, వేలల్లో కామెంట్స్ తెచ్చుకుంది.



# కోశాధికారి ఎంపిక

రంగాపురం జమిందారీ కొలువులో కోశాధికారి ఉద్యోగం ఖాళీ అయ్యింది. దానికి అర్హత కలిగిన యువకుడిని ఎంపిక చేసుకోవడానికి చాటింపు వేయించాడు జమిందారు రంగారావు. అన్ని రకాల వడపోతలైన తర్వాత విశ్వనాథం ,రామనాథం,గురునాథం అనే ముగ్గురు యువకులు చివరకు మిగిలారు. ముగ్గురిని పిలిచి ముగ్గురికి రెండు తెల్ల కాగితం ముక్కలపై ఒకదాని పై 100, మరో దానిపై 66 వ్రాసి ఈ కాగితాలను గుమస్తా కి చూపించి ఏ కాగితానికి సరిపడా రూపాయి నోట్లను లెక్కించి దానిపై ఆ కాగితాన్ని రబ్బర్ బ్యాండ్ తో చుట్టి ఇమ్మని తీసుకుని ఇంటికి పట్టుకెళ్ళి మరోసారి మీరు కాగితాలపై వ్రాసిన మొత్తం,ఇచ్చిన రూపాయి నోట్ల మొత్తం లెక్క చూసి మరునాడు వచ్చి చెప్పమన్నాడు. ముగ్గురూ గుమస్తాకి ఆ కాగితాలను చూపించి కాగితం ముక్కలతో ఉంచిన నోట్ల కట్టలను తీసుకెళ్ళి మరుసటి రోజు వాటిని తీసుకొచ్చి జమిందారు చేతికిస్తూ మొదటి వాడైన విశ్వనాథం మీరిచ్చిన మొత్తం 199 కానీ కాగితాలపై వ్రాసిన మొత్తం 166 వచ్చిందన్నాడు. రెండవ వాడైన రామనాథం మీరిచ్చిన మొత్తం 166 ,కాగితాలపై వ్రాసిన మొత్తం 166 సరిపోయిందన్నాడు.మూడవ వాడైన గురునాథం మీరిచ్చిన మొత్తం 199, కాగితాలపై వ్రాసిన మొత్తం 199 సరిపోయిందన్నాడు. ఆ ముగ్గురిలో గురునాథాన్ని కోశాధికారి ఉద్యోగానికి ఎంపిక చేసి విశ్వనాథం తో కోశాధికారికి ఉండవలసిన ముఖ్య లక్షణం అత్యంత జాగ్రత్తగా, వ్రాసే అంకెలు మరియు నోట్ల లెక్కలు చూసుకోవాలి అని చెపుతూ తన గుమస్తాని అందరికీ ఒక కట్టలో 100 రూపాయలు,మరొక కట్టలో 99 రూపాయలు పెట్టమని, ఒక కాగితం 99 గా కనిపించేలా కాకుండా 66 గా కనిపించేలా పెట్టమని చెప్పానని అలా నీవు సరిగా చూసుకోకుండా కాగితాల ప్రకారం మొత్తం 166,నోట్ల ప్రకారం 199 రూపాయలని చెప్పావని చెప్పి పంపించేసాడు.ఇక రామనాథం ని ఉద్దేశించి కాగితాల ప్రకారం 166 రూపాయలు ఇవ్వాల్సింది పొరపాటున గుమాస్తా 199 ఇచ్చేసాడని భావించి ఆ 33 రూపాయలు నీ వద్దే ఉంచేసుకున్నావు కదా అని గద్దించేసరికి తన తప్పును ఒప్పుకుని క్షమించమని వేడుకొనడంతో విడిచి పెట్టాడు. ఇక గురునాథమైతే ఆ కాగితాలలో ఒక కాగితం ఒకలా చూస్తే 66 ,మరోలా చూస్తే 99 కానీ గుమస్తా 199 రూపాయలు ఇచ్చాడు కనుక ఆ కాగితం 99 ,మరో కాగితం 100 కలిపి 199 అని కచ్చితంగా భావించి చెప్పడంతో అతనే కోశాధికారి ఉద్యోగానికి అర్హత గలిగిన వ్యక్తి గా భావించాడు.



# బుడ్డ మిరపకాయ

అనగనగా ఒక వూరిలో ఒక ముసలి అవ్వ ఉండేది. ఆవిడకు నా అనే వారు లేరు. దానితో ఆమె ఎపుడు బాధ పడుతూ...దేవుడ్ని "ఇన్నేళ్లుగా నీకుపూజలు చేస్తున్నాను.

నాకు పెద్ద వయసయింది.నా బాగోగులు చూసేవారు లేరు. నేను పోతే.. నన్ను మట్టి చేయటానికి ఒక బుడతడ్ని ప్రసాదించు తండ్రి!" అనివేడుకుంటూ ఉండేది

ఆరాత్రి ఆ ముసలవ్వకు కల్లో దేవుడు కనపడి "రేపు పొద్దున లేచి నువ్వు నీ ఇంట్లోని కుండ పై మూత తీసి చూడు. నువ్వు కోరుకున్నట్లు జరుగుతుంది."అన్నాడు.

మరసటి రోజు లేవగానే కుండ తీసి చూస్తే అవ్వకు ఏమి కనపడలేదు. లోపలినుండి ఒక స్వరం వినబడింది. అవ్వ చెవులు రిక్కించి వింటే..

"అవ్వా! నేను బుడ్డ మిరపకాయను. చూడు నన్ను..!"అన్న గొంతు విని ఏమి కనపడకా! కుండ లోపల వస్తువులను కింద విదిలించింది ఆశగా అవ్వ.

చిన్న బుడతడు బుడ్డ మిరపకాయ అంతే వున్నాడు. ఆ వస్తువుల్లోంచి బయటకు వచ్చి అవ్వ చీరకొంగు లాగాడు. "అవ్వా నేను నీ మనవడినివచ్చాను. నిన్ను చూసుకోవటానికి." అవ్వకు అపుడు తట్టింది 'రాత్రి దేవుడ్నిబుడతన్ని ప్రసాదించామంటే.. నిజంగా బుడ్డోడినీ ఇచ్చాడు. ఏదోకటి లే దేవుడిచ్చాడు!' అని

సంతోషపడుతూ ఆ బుడ్డ మిరపకాయను ఎత్తుకుని ముద్దాడింది.

"అవ్వా! నీకేమి చెయ్యాలో చెప్పు ఒక్కక్షణంలో చేస్తా!"

"అలాగే బుడతా! ఈ గేదెలను అడివికి తీసుకెళ్ళిమేపుకురా!" అంటూ కర్రకు చద్ది మూట తగిలించి "ఇది మధ్యాహ్నం తిను" అంటూ పంపింది అవ్వ, బుడ్డ మిరపకాయను.

గేదెలను తీసుకుని అడవికి వెళ్ళాడు బుడ్డ మిరపకాయ. సూర్యుడు నెత్తి మీదకురావటంతో అవ్వ ఇచ్చిన చద్ది తిని నిద్రపోయాడు.

సూర్యుడు అస్తమించే సమయానికి గేదెలను తోలుకుని వద్దామని గేదెల దగ్గరకు వెళితేఎవరో దొంగలు గేదెలకు పాలు పిండుతూ కనపడ్డారు.

వాళ్ళను ఏమన్నా చేద్దామంటే... వేలేడంత మిరపకాయ ఏమి చేస్తాడు? ఆలోచించి గేదె తినే గడ్డిలో దూరాడు. గేదె గడ్డి తినగానే పొట్ట లోపలికి పోయి

# పెద్ద కథ

లోపల గేదెను గిచ్చుతుంటే.. ఆ బాధకు గేదె దొంగల్ని తన్ని నడ్డి విరగ గొట్టింది. తర్వాత పేడ వేయగానే బయటకు వచ్చాడు. ఇలా అన్ని గేదెల్లోకి వెళ్ళి దొంగలను తరిమికొట్టాడు.

తర్వాత పక్కనున్న కుంటలో మునిగి కాసేపు ఈత కొట్టి ఒంటికి అంటిన పేడను పోగొట్టుకుని బయటికి వచ్చాడు.

అన్ని గేదెలను తోలుకుని ఇంటికి వచ్చాడు.ఇంటికి రాగానే "అవ్వా! ఆకలవుతుంది.అన్నం పెట్టు!" అన్నాడు.

"మనవడా! నేను పేద దాన్ని. నాదగ్గర నీకు పెట్టటానికి ఏమి లేవు!"

"కొట్టుకు వెళ్ళి షావుకారు దగ్గర తెస్తాఏం కావాలో చెప్పు అవ్వా?" అంటే..కావలసిన సరుకుల పేర్లు చెప్పింది అవ్వ.కొట్టుకు వెళ్ళి షావుకారునీ సరుకులు అడిగితే.. "డబ్బులిస్తేనే సరుకులు కడతాను" అన్నాడు షావుకారు.

"నా వద్ద డబ్బులు లేవే! రేపు ఇస్తాను" అప్పు ఇవ్వమని అడిగాడు షావుకారును. బుడ్డ మిరపకాయను చూసి షావుకారు ఎగతాళి చేసాడు. "నువ్వు నాకు డబ్బులిస్తావా? డబ్బులంతపొడవులేవు!" అని పకపక నవ్వాడు.

షావుకారు తల మీదకు ఎగిరి దూకాడు బుడ్డమిరపకాయ. షావుకారు మిరపకాయనుతలనుండి తీసి విసిరి వేయబోతుంటే..చటుక్కున చెవిలోకి దూరాడు. చెవిలో గులగుల లాడుతుంటే..తీసి కింద వేసాడు.

"ఇపుడు ఇస్తావా? లేదా నీ ముక్కులోకి దూరనా?"

"వద్దూ! నీకేమి కావాలో అవి ఇస్తాను" అంటూ

ఇచ్చాడు షావుకారు. అవి తీసుకెళ్ళి అవ్వకిస్తే వండి పెట్టింది. అన్నం తిని హాయిగా నిద్రపోయాడు.

మరుసటి రోజు రాజభటులు వచ్చి దండోరా వేస్తే.. వెళ్ళి విన్నాడు."రాజకుమారి సునందినికి స్వయం వరం.అన్ని యుద్ధ విద్యల్లో ఆరితేరినవారు ఎవరైనా పాల్గొనవచ్చు. కానీ ఓడిపోయిన వారికి శిక్ష పడుతుంది" అనే వార్త వినిఇంటికి వచ్చి అవ్వతో "నేను స్వయంవరంలో పాల్గొని గెలిచి రాజకుమారినిపెళ్లి చేసుకుంటాను" అన్నాడు.

అవ్వ బోసి నోరంతా తెరిచి ఒకటే నవ్వింది."నువ్వెక్కడా? అందగత్తె రాజకుమారి ఎక్కడా?అత్యాశ పనికి రాదంటూ!" హిత బోధ చేసింది.

"అయినా నేను రాజధానికి వెళ్ళి పోటీల్లోపాల్గొంటాను. రాజకుమారిని చేపడతాను"అన్నాడు మొండిగా మిరపకాయ. "వెళ్ళు ఓడిపోయి వెయ్యి కొరడా దెబ్బలు తినిరా!" అంటూ నవ్వుతూ పంపింది అవ్వ.

వెళ్తూ ఉంటే.. మార్గ మధ్యంలో అడవి తగలబడి మంటలు వస్తే.. వాటిని తన దోసిలిలోకి తీసుకుని నోరు తెరిస్తే..అవన్నీ నోటిలోకి పోయాయి. నోరు మూసి ఇంకాముందుకు వెళితే.. పెద్ద నదులు కనపడితే..వాటిని దోసిలోకి తీసుకుని చెవుల్లోకి ఒంపుకున్నాడు. తర్వాతా తాపీగా నడుస్తూ రాజధాని చేరాడు బుడ్డ మిరపకాయ.

అప్పటికే పోటీలు ఆరంభం అయ్యాయి.ఎందరో తమ నైపుణ్యాలు చూపిస్తున్నారు.కానీ చివరి పరిక్షలో ఓడిపోతున్నారు. ఆ ఆజానుబాహువుల మధ్య మనబుడ్డ మిరపకాయను చూసిన వారేలేరు.సునందిని ఎంతో అందంగా దండపట్టుకునిసిగ్గుపడుతూ నిల్చుని ఉంది.

మన బుడ్డ మిరపకాయ చివరిగా తలపడటానికి వెళ్ళాడు. అక్కడ ఉన్నవాళ్ళను ఓడించడానికి. అందరికీ మొదటకనపడలేదు. తర్వాత ఒక ఈగలాగా వాళ్ళ మీదకు వాలటం వాళ్ళ ముక్కులు కొరకటం.చెవులు గిల్లడం, బుగ్గల మీద రక్కటంతో బుడ్డ మిరప కాయని వదిలించుకునే క్రమములో వాళ్ళు కత్తిని వదిలేశారు. చివరికి విజయం పొందాడు వాళ్ళమీద బుడ్డ మిరపకాయ.

అందరూ మిరపకాయను వింతగాచూస్తున్నారు. ఎవరీ? వింత మరగుజ్జుమనిషని!? తర్వాత కుస్తీ పోటీల్లో కూడా ఆ మల్ల యోధులను సైతం మీద పడి ఎక్కడ పడితే అక్కడ పిడిగుద్దులు గుద్ది వారిని మట్టి కరిపించాడు. అందరూ భలే నవ్వుతూ బుడ్డమిరపకాయను చూసారు. చివరకి విజయం పొందాడు. కానీ రాజు ఈ వేలేడంతలేని ఈ బుడ్డ మిరపకాయకు తన కుమార్తెను ఇచ్చివివాహం చేయటానికి ఇష్టపడక...మిరపకాయనుచెరసాలలో వేయమని ఆదేశించాడు. ఇక రాజుకు తన నిజ ప్రతాపం చూపించాలని

# పెద్ద కథ



ఎగిరి రాజు ఒళ్ళో కూచున్నాడు."ఓ రాజా! నాకు నీ కుమార్తెను ఇచ్చివివాహం చేయని ఎడల నిన్ను, నీ రాజ్యాన్నిసర్వ నాశనం చేస్తాను."

"నన్నే ధిక్కరిస్తావా! ఎవరెక్కడా? ముందు ఈ బుడతడన్ని పట్టుకుని బంధించండి!" అన్నాడు రాజు ఆవేశంగా.

వెంటనే ఎగిరి స్తంభం మీద కూచునిఒక్కసారిగా నోరు తెరిచాడు. నోటినుండి పెద్ద మంటలు రాజ దర్బారులోకి వ్యాపించాయి.

ఆ మంటలకు తాళలేక.. అందరూ బయటికి పరుగులు తీసారు.

రాజు కోపంతో రగిలిపోయి.. భటులను "ఆ స్తంభం మీదున్న ఆ మరగుజ్జును పట్టుకుని రండి."అని ఆదేశించాడు.

భటులు స్తంభాలు ఎక్కుతుంటే..ఈసారి గట్టిగా చీదాడు. ముక్కునుండివచ్చిన నీటితో దర్బారు సగం వరకు నిండింది.

రాజు ఆ నీటిలో తేలుతూ! బతికుంటే...రాజ్యం ఏలుకోవచ్చనుకున్నాడు.

"వెంటనే.. నీటిని కట్టడి చేయి. వివాహం జరిపిస్తాను నా కుమార్తెతో.కిందకు దిగిరమ్మని" బుడ్డమిరపకాయను వేడుకుంటే...కిందకు వచ్చి సునందినినీ వివాహంచేసుకున్నాడు బుడ్డ మిరపకాయ.

వివాహం చేసుకున్న వెంటనే.. రాజకుమారుడులాగా మారిపోయాడు బుడ్డ మిరపకాయ.

రాజు, ప్రజలు ఆశ్చర్యంగా చూస్తుంటే.."తనకు శాపవిమోచనం అయిందంటూ!"

రాజు కాళ్ళకు మొక్కాడు.

"నేను ఇక్కడకు వందకోసుల దూరంలోనున్న

మగధ దేశ యువరాజు ప్రతాప సింహుడును.

ఒకరోజు మా దేశంలో జరుగుతున్న హోమంలో పాల్గొనటానికి వచ్చిన ఒక మరగుజ్జు సాధువునుచూసి ఎగతాళి చేసాను. ఆ సాధువు వెంటనే..

"నన్ను అవమానించిన నువ్వు..! నాకన్నా మరగుజ్జువై.. వేలంత పొడవులో పుడతావు"శపించాడు.

"నేను పొరపాటైంది శాప విమోచనంచేయమని సాధువును కోరాను." "నిన్ను ఎవరైనా పెళ్ళాడితే..నీకు శాప విమోచనం జరుగుతుంది." "కానీ నా రూపం చూసి నన్ను ఎవరు? పెళ్లాడతారూ?" అని ఆ సాధువు కాళ్ళు పట్టుకునిప్రాధేయ పడితే... "నీకు కొన్ని శక్తులనుధార పోస్తాను. వాటితో విజయం సాధిస్తావు.దానితో పాటు మీ ఇలవేపును పూజించాలి.అపుడే.. నా శక్తులు నీకు ఉపకరిస్తాయి" అన్నాడు.

"అపుడు నేను చేసిన పూజలకుమెచ్చి మా ఇలవేల్పు తన భక్తురాలికిఅండగా ఉండమని కలలోకి వచ్చి ఆదేశించాడు.అవ్వకు నేను వేలెడంత రూపములోకుండలో దొరికాను" అంటూ తనకథను చెప్పటం ముగించాడు ప్రతాపసింహుడు.

ప్రజల జయజయధ్వానాల మధ్యలో రాజకుమారిని గుర్రం ఎక్కించుకునిముసలవ్వ దగ్గరకు వెళ్ళాడు.ఆమె సంతోషంతో దీవించింది ఇద్దర్ని.ఆమెను, రాజకుమారిని తీసుకునితన రాజ్యానికి వెళ్ళాడు ప్రతాపసింహుడు.

**పెనుమాక వసంత**

# మెదడుకు మేత-1

## పొడుపు కధలు :

1.ఇంతింతి ఆకు విస్తరాకు రాజులు మెచ్చిన రత్నాల ఆకు

2.జోడు గుర్రాల మీద ఒకడే రాజు

## కనుక్కోండి చూడడం :

ఎన్ని మొఖాలు

ఉన్నాయో చెప్పండి ?



## కొంటె ప్రశ్నలు :

1. మనకి అర్ధం కాకున్నా బద్రంగా దాచుకునేది ఏది ?

2.ఎగ్జామినర్ దిద్దని పేపర్ ఏమిటి ?





# మహా భారతం

## కౌరవులు & పాండవులు

కొన్ని సంవత్సరాల తరువాత, కుంతి తిరిగి హస్తినాపూర్ చేరుకున్నారు. ఆమెతో ఐదుగురు చిన్నారులు, మరియు పాండు మరియు మాద్రి మృతదేహాలు ఉన్నాయి. ఐదుగురు బాలురు పాండు కుమారులు, దేవతల నుండి నియోగా ఆచారం ద్వారా తన ఇద్దరు భార్యలకు జన్మించారు: పెద్దవాడు ధర్మంలో జన్మించాడు, వాయు రెండవవాడు, ఇంద్రుడిలో మూడవవాడు మరియు అశ్విన్లలో చిన్నవాడు – కవలలు. ఈలోగా, ధృతరాష్ట్రుడు మరియు గాంధారిలకు కూడా వారి స్వంత పిల్లలు ఉన్నారు: 100 మంది కుమారులు మరియు ఒక కుమార్తె. కురు పెద్దలు పాండు మరియు మాద్రి కోసం చివరి కర్మలు చేశారు 105 మంది యువరాజులందరినీ ఒక గురువు సంరక్షణకు అప్పగించారు

మొదట కృపా మరియు అదనంగా, ద్రోణ తరువాత. హస్తినాపూర్‌లోని ద్రోణ పాఠశాల అనేక మంది అబ్బాయిలను ఆకర్షించింది; సుత వంశానికి చెందిన కర్ణుడు అలాంటి అబ్బాయి. ధృతరాష్ట్ర కుమారులు (సమిష్టిగా కౌరవులు అని పిలుస్తారు, వారి పూర్వీకుల కురు యొక్క పోషకశాస్త్రం) మరియు పాండు కుమారులు (సమిష్టిగా పాండవులు అని పిలుస్తారు, వారి తండ్రి యొక్క పోషకులు) మధ్య శత్రుత్వం త్వరగా అభివృద్ధి చెందింది.

రెండవ పాండవుడైన భీమ్‌ను విషం చేయడానికి పెద్ద కౌరవుడు దుర్యోధనుడు ప్రయత్నించాడు – విఫలమయ్యాడు. కర్ణుడు, మూడవ పాండవుడైన అర్జునుడితో విలువిద్యలో ఉన్న శత్రుత్వం కారణంగా, దుర్యోధనుతో పొత్తు పెట్టుకున్నాడు. కాలక్రమేణా, యువరాజులు తమ ఉపాధ్యాయుల నుండి వారు చేయగలిగినదంతా నేర్చుకున్నారు, మరియు కురు పెద్దలు యువరాజుల యొక్క ప్రజా నైపుణ్యాల ప్రదర్శనను నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. ఈ ప్రదర్శనలోనే రాజకుటుంబానికి చెందిన రెండు శాఖల మధ్య శత్రుత్వం గురించి పౌరులకు స్పష్టంగా తెలుసు: దుర్యోధనుడు మరియు భీమ్ ఒక జాపత్రి పోరాటం కలిగి ఉన్నారు, కర్ణుడు – అతను కురు యువరాజు కానందున ఆహ్వానించబడలేదు – సవాలు చేసిన అర్జునుడు, అతని

# రామాయణం

రాజేతర పుట్టుకతో అవమానించబడ్డాడు మరియు దుర్యోధనుడి చేత అక్కడికక్కడే ఒక రాజ్యానికి రాజుగా పట్టాభిషేకం చేయబడ్డాడు. ఈ సమయంలోనే ధృతరాష్ట్రుడు సింహాసనాన్ని ఆక్రమించుకోవడం గురించి ప్రశ్నలు మొదలయ్యాయి, ఎందుకంటే అతను పట్టాభిషేకం చేసిన రాజు అయిన పాండుపై నమ్మకంతో మాత్రమే దానిని పట్టుకోవలసి ఉంది. రాజ్యంలో శాంతిని నెలకొల్పడానికి, ధృతరాష్ట్రుడు పాండవ ధర్మరాజును యువరాజు మరియు వారసుడిగా స్పష్టంగా ప్రకటించాడు.

ధర్మరాజు యువరాజు కావడం మరియు పౌరులతో ఆయనకు పెరుగుతున్న ఆదరణ దుర్యోధనుడికి చాలా అసహ్యంగా ఉంది, అతను తన తండ్రి వాస్తవ రాజు అయినప్పటి నుండి తనను తాను సరైన వారసుడిగా చూశాడు. పాండవులను వదిలించుకోవడానికి కుట్ర పన్నాడు. అక్కడ జరిగిన ఒక ఉత్సవం సాకుతో తన తండ్రిని పాండవులను, కుంతిలను సమీప పట్టణానికి పంపించడం ద్వారా అతను ఇలా చేశాడు. పాండవులు ఆ పట్టణంలో ఉండాల్సిన మంధిరాన్ని దుర్యోధనుడి వ్యక్తి నిర్మించారు; పాండవులు మరియు కుంతిలతో కలిసి మంధిరాన్ని దహనం చేయాలనే ప్రణాళిక ఉన్నందున పూర్తిగా మండే పదార్థాలతో తయారు చేయబడింది.

అయినప్పటికీ, పాండవులు తమ ఇతర మామ విదురుడి చేత ఈ విషయాన్ని అప్రమత్తం చేశారు మరియు కౌంటర్ ప్లాన్ సిద్ధంగా ఉన్నారు; వారు తమ గదుల క్రింద తప్పించుకునే సొరంగం తవ్వారు. ఒక రాత్రి, పాండవులు భారీ విందు ఇచ్చారు, ఇది పట్టణ ప్రజలందరికీ వచ్చింది. ఆ విందులో, ఒక అటవీ మహిళ మరియు ఆమె ఐదుగురు కుమారులు తమను తాము బాగా తినిపించారు మరియు బాగా త్రాగి ఉన్నారు, వారు ఇకపై నేరుగా నడవలేరు; వారు హాల్ అంతస్తులో బయటకు వెళ్ళారు. అదే రాత్రి, పాండవులు స్వయంగా ప్యాలెస్‌కు నిప్పంటించి సొరంగం గుండా తప్పించుకున్నారు. మంటలు చనిపోయిన తరువాత, పట్టణ ప్రజలు అటవీ మహిళ మరియు ఆమె అబ్బాయిల ఎముకలను కనుగొన్నారు మరియు వాటిని కుంతి మరియు పాండవుల కోసం తప్పుగా భావించారు. తన ప్రణాళిక విజయవంతమైందని, ప్రపంచం పాండవుల నుండి విముక్తి పొందిందని దుర్యోధనుడు భావించాడు. ఇంతలో, పాండవులు మరియు కుంతి అజ్ఞాతంలోకి వెళ్ళి, ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి వెళ్ళి, తమను తాము పేద బ్రాహ్మణ కుటుంబంగా దాటారు. వారు కొన్ని వారాల పాటు కొంతమంది గ్రామస్తులతో ఆశ్రయం పొందుతారు, యువరాజులు ఆహారం కోసం వేడుకోవటానికి, సాయంత్రం తిరిగి రావడానికి మరియు రోజు సంపాదనను కుంతికి అప్పగిస్తారు, వారు ఆహారాన్ని రెండుగా విభజిస్తారు: ఒక సగం బలమైన వ్యక్తి భీమ్ కోసం మరియు మిగిలిన సగం ఇతరులు పంచుకున్నారు. ఈ సంచారాల సమయంలో, భీమ్ ఇద్దరు రాక్షసులను చంపాడు, ఒక రాక్షసుడిని వివాహం చేసుకున్నాడు మరియు ఘటోట్కాచ్ అనే రాక్షస బిడ్డను కలిగి ఉన్నాడు. వారు అప్పుడు పంచల్ యువరాణి కోసం ఏర్పాటు చేస్తున్న స్వయంవర్ (సూటర్‌ను ఎన్నుకునే వేడుక) గురించి విన్నారు మరియు ఉత్సవాలను చూడటానికి పంచల్ వద్దకు వెళ్లారు. వారి అభ్యాసం ప్రకారం, వారు తమ తల్లిని విడిచిపెట్టి, భిక్ష కోసం బయలుదేరారు: వారు స్వయంవర్ హాలుకు చేరుకున్నారు, అక్కడ రాజు భిక్షాటన చేసేవారికి చాలా విలాసవంతంగా వస్తువులను ఇస్తున్నాడు. సరదాగా చూడటానికి సోదరులు తమను తాము హాలులో కూర్చోబెట్టారు: అగ్నితో జన్మించిన యువరాణి ద్రౌపది ఆమె అందానికి ప్రసిద్ధి చెందింది మరియు ప్రతి దేశం నుండి మైళ్ళ చుట్టూ ఉన్న ప్రతి యువరాజు స్వయంవర్ వద్దకు వచ్చారు, ఆమె చేతిని గెలుచుకోవాలని ఆశతో. స్వయంవర్ యొక్క పరిస్థితులు కష్టంగా ఉన్నాయి: భూమిపై ఒక పొడవైన ధ్రువం దాని పైభాగంలో ఒక వృత్తాకార కాంట్రాప్షన్ స్పిన్నింగ్ కలిగి ఉంది. ఈ కదిలే డిస్క్‌లో ఒక చేప జతచేయబడింది. పోల్ దిగువన నీటిలో నిస్సారమైన మంట ఉంది. ఒక వ్యక్తి ఈ నీటి అద్దంలోకి చూస్తూ, అందించిన విల్లు మరియు ఐదు బాణాలను ఉపయోగించాల్సి వచ్చింది మరియు చేపలు పైన తిరుగుతూ కుట్టాలి. ఐదు ప్రయత్నాలు అనుమతించబడ్డాయి. ఇప్పుడు –హించిన–చనిపోయిన అర్జునుడి వంటి చాలా నైపుణ్యం కలిగిన విలుకాడు మాత్రమే పరీక్షలో ఉత్తీర్ణత సాధించగలడని స్పష్టమైంది.

(ఇంకా ఉంది )

సుమబాల
పిల్లల మాస పత్రిక



# పాపం గుర్రం

. చాలా పాతాకాలం నాటి సంగతి. ఆ రోజుల్లో జంతువులన్నీ అడవుల్లోనే వుండేవి. స్వేచ్ఛగా వుండేవి. వాటి మీద మనుషుల పెత్తనం వుండేది కాదు.

ఒకరోజు ఒక గుర్రం అడవిలో తిరుగుతూ తిరుగుతూ ఒక పచ్చికబీడులోకి వచ్చింది. పచ్చిక మెత్తగా పచ్చగా నిగనిగలాడుతోంది. అయితే అక్కడక్కడా ఎవరో పచ్చికను కొరికినట్లు అనిపించింది. గుర్రం అటూ ఇటూ చూసింది. దూరంగా పచ్చిక మేస్తూ దానికొక జింకపిల్ల కన్పించింది.

గుర్రానికి ఎక్కడలేని కోపం వచ్చింది. దాన్ని తరిమెయ్యాలనుకొనింది. జింక దగ్గరికెళ్ళి దబాయించింది.

'ఏయ్ జింకపిల్లా! నీకెంత పొగరే. నా పచ్చికంతా ఎంగిలి చేస్తావా? ఎవరిచ్చారు నీకీ అధికారం?' అనింది.

జింక పిల్ల ఏం బెదిరిపోలేదు. 'ఏం? ఈ పచ్చికంతా నీ అబ్బసొమ్మా? ఈ అడివి అందరిదీ. అందరం తింటాం. నేనూ తిన్నా. కావలిస్తే నువ్వూ తిను' అని ఎదురు తిరిగింది.

గుర్రానికి చిర్రెత్తుకొచ్చింది. బెత్తెడు లేదు. ఈ జింకపిల్ల కింత పొగరా? దీని భరతం పట్టాలి అనుకొనంది. ముందరి కాళ్ళెత్తి జింకపిల్లను తన్నబోయింది. జింకపిల్ల చిక్కితేగా. అది ఒక్కక్షణం ఒక్కచోట నిలవకుండా పరిగెత్తసాగింది. పరిగెత్తుతూనే పచ్చిక కొరకసాగింది. ఎండ నెత్తి మీది కొస్తోంది. గుర్రానికి ఒక వైపు రోషం ఒకవైపు అలసట ముంచుకొస్తున్నె. జింకపిల్లేమో చెంగుచెంగున ఎగురుతోంది. గడ్డి పరకలు కొరికి గుర్రాన్ని వెక్కిరిస్తోంది.

గుర్రం లాభం లేదనుకొంది. తీరిగ్గా రేపు వచ్చి దీని అంతు చూద్దామనుకొంది. వెనుదిరిగి పోతుంటే దానికొక కట్టెలు కొట్టే మనిషి కన్పించాడు. గుర్రాన్ని చూసి అతడికి ముచ్చటేసింది. 'బాగా బలిసి వుంది. కొంచెం మచ్చిక చేసుకొంటే ఈ కట్టెలైనా మోస్తుంది' అన్పించింది. పైగా గుర్రం ఏదో దిగులుతో వుంది. 'మాట్లాడిస్తే బాగుండు' అనుకొన్నాడు. మాటల్లోకి దించాడు.

గుర్రం జింకపిల్ల సంగతంతా చెప్పింది. దాన్ని

ఎట్లయినా పట్టుకొని బుద్ధి చెప్పాలనింది. 'కొంచెం నాకు సాయపడతావా?' అని అడిగింది.

మనిషి భలే ఛాన్సు దొరికిందనుకొన్నాడు. 'ఓస్! వేలెడు జింకపిల్లను పట్టుకోవడం ఓ పెద్దపనా? రేపు నేను కూడా తోడుంటా. ఈ రోజు మా యింటికి రా. రాత్రికి మంచిమేత పెడతా. తిను. రేపు ఇద్దరం వద్దాం అన్నాడు. గుర్రానికి చెప్పలేని ఆనందమైంది. మనిషి తోడంటే మాటలా? ఇక జింకపిల్ల తనకు లెక్కా? అనుకొంది. మనిషి వెంట అతడి ఇంటికి బయలుదేరింది. మనిషి కట్టెలమోపు గుర్రం మీద పెట్టాడు. గుర్రం ఊళ్ళోకి వచ్చింది. మనిషి యింటికి చేరుకొంది.

మనిషి దానికి మంచి గుగ్గిళ్ళు పెట్టాడు. దాణా కూడా పెట్టాడు. గుర్రానికి గుగ్గిళ్ళు తినడం కొత్త. అవి భలే రుచిగా వున్నట్టన్పించాయి. పరిగెత్తడానికి కావల్సినంత శక్తి వస్తుందని గొంతుదాకా మెక్కింది.

తెల్లవారింది రైతు, గుర్రం అడవిలోకి బయలుదేరారు. ఈసారి రైతు గుర్రం మీద ఎక్కాడు. ఇద్దరూ కలిసి పచ్చిక బీడులోకి వచ్చారు. దూరంగా జింకపిల్ల చెంగుచెంగున ఎగురుతూ కన్పించింది. గుర్రం పట్టరాని ఉక్రోషంతో దాని వెంట బడింది. అయితే ఏం లాభం? జింకపిల్ల బీడంతా గుర్రాన్నితిప్పితిప్పి మూడు చెరువుల నీళ్ళు తాగించింది. గుర్రానికి నిన్నటికంటే ముందే అలుపొచ్చింది. మనిషిని మొయ్యాలిగా అందుకని!

'మళ్ళీ రేపు వద్దాం. జింకపిల్ల పని పడదాం' అన్నాడు మనిషి, గుర్రానిక్కూడా అదే మంచిదన్పించింది. దానికి గుగ్గిళ్ళు గుర్తుకు రాసాగాయి. దాణా తలచుకొంటే నోట్లో నీళ్ళూరుతున్నాయి. అందుకని అది వొప్పుకొనింది. మళ్ళీ ఊళ్ళోకి వచ్చింది.

రైతు మళ్ళీ దానికి మంచి గుగ్గిళ్ళు పెట్టాడు. కావల్సినంత దాణా వేశాడు. ఉలవ పిండి కలిపిన నీళ్ళు తాగించాడు. గుర్రం ఈ రాత్రి కూడా పీకలదాకా తినింది. తాగింది. హాయిగా నిద్రపోయింది.

తెల్లారగానే రైతు కళ్ళెం పట్టుకొచ్చాడు. కళ్ళెం లేకుంటే తనకు స్వారి చెయ్యడం కష్టంగా వుందన్నాడు. పడిపొయ్యే ప్రమాదం వుందన్నాడు. గుర్రం చచ్చినట్టు ఒప్పుకొనింది. రైతు కళ్ళాన్ని దాని మూతికి బిగించాడు. హాయిగా స్వారి చేశాడు. జింకపిల్ల మాత్రం చిక్కితే వొట్టు. మూడవ రోజు కూడా అది గుర్రాన్ని ముప్పుతిప్పలు పెట్టింది. మనిషేమో అది ఎంత కాలం చిక్కకుంటే అంత మంచిదనుకొంటున్నాడు. మళ్ళీ ఆ రోజు కూడా గుర్రం మనిషితోపాటు అతని ఇంటి దారిపట్టింది. గుగ్గిళ్ళు మెక్కింది. ఇలా రోజులు గడిచిపోయ్యాయి, నెలలు గడిచిపొయ్యాయి. జింకపిల్ల చిక్కనేలేదు. ఆఖరికి ఏం జరిగిందనుకొన్నారు?

గుర్రమేమో గుగ్గిళ్ళు తినడం మరిగింది. మనిషేమో గుర్రపు స్వారీ మరిగాడు. ఇంకేముంది మీరే చెప్పండి. గుర్రానికి మిగిలింది గుగ్గిళ్ళు, బానిసతనమూ, మనిషికి మాత్రం లక్షణంగా గుర్రం దొరికింది. దాని మీద పెత్తనం దక్కింది.


ఇలా గుర్రం అడవిని వదిలేసి, అడవితోపాటు స్వేచ్ఛనూ వొదిలేసి బానిసగా మారిందట. మనిషి నీడన బతకసాగిందట.


★★★★★

# మెదడుకు మేత – 1

ఈ లెక్కల లెక్క తెల్చేయండి ......

**What is the height of the table?**



# ఇంగ్లీషు నేర్చుకుందాం






teach think spell give




study read cut experiment



observe listen play sing say



draw count calculate open close



# ముల్లా నసీరుద్దీన్ కథలు





## లేవు

ముల్లా నస్రుద్దీన్ ఒకసారి ఒక పెద్దమనిషికి కొంత డబ్బు బాకీపడ్డాడు. ఎంత కాలమయినా ఇవ్వడం లేదని అతను చివరకు న్యాయాధికారికి ఫిర్యాదు చేశాడు.

'అయిదువందల దీనారాలు. ఆరునెలలయింది. ఇవ్వడు, ఇవ్వననడు. నా డబ్బు నాకు ఇప్పించి న్యాయం చేయండి!' అన్నాడతను.

ముల్లా ముందుకు వచ్చాడు.

'నేనుబాకీ ఉన్న మాట నిజమే. ఎగబెట్టాలన్న కోరిక ఏ మాత్రమూ లేదు. ఆవునో, గాడిదనో అమ్మి అప్పు తీరుస్తాను.

కొంచెం గడువు కావాలి' అన్నాడు.

'అబద్ధం! ఈ మనిషి దగ్గర అయిదువందల విలువ చేసే ఆవుగానీ, గాడిదగానీ లేనే లేవు. తినడానికి తిండే సరిగా లేదు' అన్నాడు ఫిర్యాదీ.

'అయ్యా న్యాయాధికారిగారూ! అతనికి నా పేదరికం గురించి అంతగా తెలిసి కూడా డబ్బు కక్కమంటే ఎక్కడినుంచి తేను?' అన్నాడు ముల్లా.

బాకీ రద్దు చేశాడు న్యాయాధికారి.

★★★



## కథ




# సిన్ను...... సీతాలమ్మ తిరుణాల

ఆ తెల్లవారి దసరా పండుగ..! సిన్నుకి ఆ రాత్రి సరిగా నిద్ర పట్టలేదు. ఎప్పుడెప్పుడు తెల్లవారుతుందా అని ఎదురుచూస్తూ నిద్ర రాకపోయినా కళ్ళు మూసుకుని పడుకుంది . తెల్లవారగానేతొందరగా లేచి తల స్నానం చేసి నాయనమ్మతో రెండు జడలు వేయించుకొని తనఈడు పిల్లలతో కలిసి దేవాలయం దగ్గరికి పోయి అక్కడ జరిగే సీతాలమ్మతిరణాలు చూడాలని ఆశగా ఉంది. అందుకే ఆ రాత్రంతా నిద్ర పట్టలేదు. బలవంతంగా అటూ ఇటూ తిరిగి ఏ నటి జామునోనిద్రలోకి జారుకుంది సిన్ను. ఐదవ తరగతి చదువుతున్న సిన్నుకి పదిఏళ్ల వయసు ఉంటుంది .దసరా పండుగ రోజు వాళ్ళ ఊర్లో జరిగే సీతాలమ్మ తిరుణాల అంటే ఎక్కడ లేని ఉత్సాహం .ఆ గ్రామ పెద్ద రంగయ్య మనవరాలు సిన్ను. తన తాత ఊరి పెద్ద కావడం వలన తిరుణాలప్పుడు తన తాతతో కలిసి తిరణాల తతంగ మంతా చాలా దగ్గరగా చూసేది .అందువలన సిన్నుకి ఊర్లో జరిగే పండుగలు అంటే భలే సరదా .

★★★ ★★★ ★★★

తప్పెట్లు చాలా జోరుగా మోగుతున్నాయి. ఆ శబ్దానికి ఊర్లో ఉండే జనమంతా దేవాలయం దగ్గర గుమిగూడారు. వాళ్లలో తాగిన వాళ్ళు చాలా హుషారుగా ఎగురుతున్నారు. వాళ్ల ఊర్లో ఏ శుభకార్యం జరిపినా ఆ తప్పెట్ల వాళ్ళనే పిలిపిస్తారు .వాళ్ళందరూ ఒకే రంగు డ్రెస్ వేసుకొని ఒకే రకంగా అడుగు లేస్తూ తప్పెట్లుకొడతా ఉంటే చూడటానికి చాలా బాగుంటుంది .వాళ్ళలా గుండ్రంగా తిరుగుతూ తప్పెట్లు కొడుతుంటే వాళ్లమధ్యలో నిలబడి ఒకాయన నోటితో ఈలవేస్తూ సైగలుచేస్తుంటే వీళ్ళు తప్పెట మీద మెరుపులు మెరిపిస్తుంటారు.అలా ఒక గంట గడిచిన తర్వాత ఇంక చాలు ఆపమన్నారు ఆ ఊరి పెద్దలు. ఆరోజు అక్కడ జరిగేది గ్రామ దేవత సీతాలమ్మ తిరుణాల .ఆ దేవతకు రూపం ఏది ఉండదు కానీ ఊరు మధ్యలో ఒక పెద్ద రాయిని శాస్త్రోక్తంగా పూజలు చేసి మంత్రం ద్వారా నిలబెట్టినారంట..! ఆ తెల్లని రాయి మీద ఏవేవో బీజాక్షరాలు చెక్కబడి ఉంటాయి. ఆ అక్షరాలను చదవాలని సిన్ను చాలాసార్లు ప్రయత్నించింది కానీ అర్థం కాక వదిలేసింది .అటు వంటి రాళ్లను ఊరు చుట్టూ అక్కడక్కడ నిలబెట్టి ఉంటాయి. వాటిని గవిని రాళ్లు అంటారు. దసరా పండగ రోజున ఆ గవిని రాళ్లన్నిటిని పూజిస్తారు. అయితే ఊరు మధ్యలో ఉండే ఈరాయిని మాత్రం ప్రత్యేకంగా అలంకరించి పూజిస్తారు .

“ఒరేయ్ కొండా.... ఎండెక్కిపోతుంది.. ఒక్కపొద్దున్న ఆడపిల్లల్ని పిలుచుకురా..” అని పెద్దగా కేకేసినాడు ఆ ఊరు పెద్ద సిన్ను తాత రంగయ్య .

“ అట్నేబాబా “అంటూ పోయాడు ఒక్కపొద్దున్నఆడపిల్లల ఇళ్ళ వైపుకి సల్లాది. సల్వాది అంటే గ్రామ సేవకుడు అని వారి భాషలో అర్థం . ఈ సీతాలమ్మ తిరునాళ్ల రోజున పెళ్లి కాని వయసుకు వచ్చిన ఐదుగురు ఆడపిల్లల్ని ఒక్కపొద్దు ఉండమని ఒక రోజు ముందే చెప్పి



# కథ

పెడతారు గ్రామ పెద్దలు .

"ఏంది బాబా పొద్దెకుతా ఉంది పూజ కానీయొద్దా ...." ఆ ఊరు పెద్ద రంగయ్యని అడిగాడు అప్పుడే ఇంటి దగ్గర నుంచి వచ్చిన ఇంకొక పెద్ద మనిషి సోమయ్య.

"కానీవద్దా ...నువ్వేమో ఇంటికాడ నుంచి ఇప్పుడు వస్తావున్నావు. ఒక్కపొద్దున్న ఆడపిల్లలు ఇంకా రాలేదు వాళ్ళ కోసం సల్లాదిని పంపించాను. నువ్వు గుళ్లోకి పోయి నిన్న కొనుక్కొచ్చిన పూజ సామాన్లు పల్లాలలో సర్దిపెట్టు అంటూ ఆయన్ని ,ఇంకొక నలుగురు పెద్ద మనుషులని గుళ్లోకి పంపించినాడు రంగయ్య .

"ఇదిగో బాబా ...ఆడపిల్లలు వచ్చేసినారు అని సల్లాదోడు చెప్పేసరికి తిరిగి చూశాడు. ఎదురుగా ఐదుగురు ఆడపిల్లలు ఖాళీ బిందెలు పట్టుకుని నిలబడి ఉన్నారు.

"మీరు పోయి అదిగో ఆ మోటార్ పంపులో నీళ్లు పట్టుకుని ఆ రాములవారి గుడి ముందరనిల్చోండి. మేము గుడిలో నుంచి పూజ వస్తువులు పట్టుకొని బయటకు వచ్చినాక మాతో కలిసి సీతాలమ్మ గుడికి రావాల.... అనివాళ్లను పంపించేసి రామాలయంలోకి దూరాడు రంగయ్య. అప్పటికే అక్కడున్న వస్తువుల్ని పల్లెల్లోనూ మూ కుల్లలోనుసరిచేసి రంగయ్య కోసం ఎదురుచూస్తున్నారు పెద్దమనుషులు .అందరూ కలిసి ఆ పల్లాల్ని ,మూకుళ్ళని తీసుకొని బయటికి రాగానే తప్పెట్ల వాళ్లు, మేలగాళ్లుతోడైనారు .వాళ్లతో కలిసి తల మీద బిందెలు పెట్టుకొని ఆడపిల్లలు కూడా తోడైనారు .అంతా కలిసి రామ మందిరానికి దక్షిణ దిక్కున ఉన్న సీతాలమ్మ గుడికి పోయి ఆ గుడి చుట్టూ మూడుసార్లు తిరిగి తర్వాత ఆ సామాన్లను గుడి బయట దించి ఆడపిల్లలు తీసుకువచ్చిన బిందె లలోని నీళ్లతో ఆ రాయినిఅందరూ కడిగి ,కుంకుమతో త్రిశూలాన్ని గీసి, మిగిలిన అరలకు బొట్లు పెట్టినారు .తర్వాత ఆ గుడిలోనే ఉన్న బొడ్డు రాయిని కూడా కడిగి బొట్లు పెట్టినారు .ఒక పెద్ద పూలమాలను ఆ శిలకు వేసి ఇంకొక పెద్ద నిమ్మకాయల దండలు కూడా వేసినారు .కడ్డీలు వెలిగించి కొబ్బరికాయలు కొట్టి నమస్కరించినారు. ఒక పెద్దాయన పెద్దపళ్లెంలో కర్పూరం వెలిగించి సీతాలమ్మకు ఎదురుగా నిలుచుకొని దండకం చదివాడు. ఆయన దండకం చదువుతున్నంతసేపూ ఆ కర్పూరం వెలుగుతూనే ఉంది . ఇంకొకాయన నిమ్మకాయలు కోసి కుంకుమతో అద్ది నాలుగు మూలల్లోనూ విసిరేస్తున్నాడు. మళ్లీ కొబ్బరికాయల్ని కొట్టి నైవేద్యం చెల్లించి దండం పెట్టుకొని అంతా బయటకు వచ్చినారు సిన్ను ఆ ఊరి పెద్ద రంగయ్య మనవరాలు కావడం వల్ల తాతతో కలిసి గుడిలో జరిగే అన్ని పనులనూ దగ్గరుండి చూస్తుంటుంది. అందువల్ల ఆ ఊర్లో జరిగే అన్ని పండుగల గురించి సిన్నికు బాగా తెలుసు .

"ఒరేయ్ గోవిందూ ...ఆ ట్రాక్టర్ డ్రైవర్ ని తొందరగా ట్రాక్టరు తీసుకొని రమ్మని చెప్పు... పెద్దగా కేకేసినాడు రంగయ్య. ఒక అరగంట తర్వాత ట్రాక్టర్ బాడీని తీసుకొచ్చి సీతాలమ్మ గుడి ముందర నిలబెట్టినాడు ట్రాక్టర్ డ్రైవర్. అందరూ కలిసి ఆ ట్రాక్టర్ బాడీని పూలతోను ,రంగురంగుల కాగితాలతోనూ అలంకరించినారు. తర్వాత మహిషాసుర మర్దిని అమ్మవారి పటాన్ని భక్తిశ్రద్ధలతో అమ్మవారి నామస్మరణం చేస్తూ ఆ ట్రక్కులోకి చేర్చారు. ఊరేగింపుకుసూచనగా ఆకాశ సువ్వల్ని వదిలినారు .అప్పటిదాకా గుడి ముందున్న చెట్టు కింద కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్న తప్పెట్ల వాళ్లు లేచి సిద్దమైనారు. వాళ్లవెనుకనేమేలగాళ్లు , చాకలివాడు నిలుచున్నారు. ఆ ఊరు పెద్ద రంగయ్య కొబ్బరికాయ మీద కర్పూరం వెలిగించి ట్రాక్టర్ ముందు నిలబడి దిష్టి తీసి ఆ కొబ్బరికాయ నేలకేసి కొట్టినాడు. అది చాలా ముక్కలై తలో దిక్కున పడిపోయింది. ఒక కొబ్బరి ముక్క సిన్ను ముందు పడింది .దాన్ని వంగితీసుకుంది. కానీ వాళ్ళ తాత రంగయ్య వద్దని వారించాడు. ఇక ఊరేగింపు ప్రారంభమైంది వెలుగుతున్న కాకడా పట్టుకుని చాకలివాడు ముందు నడుస్తుంటే, ఆ వెనకనే తప్పెట్ల వాళ్ళు ,వాళ్ళ వెనుక కీలు గుర్రాల వాళ్ళు, వాళ్ళ మధ్యలో హాస్యగాడు బోడిగుండు మీద తెల్లని సున్నం బొట్లు వేసుకొని జనాన్ని నవ్వించడానికి దొంగ చూపులు చూస్తున్నాడు .వాళ్ళ వెనక కర్ర సాములవాళ్ళు, వాళ్ళ వెనక గ్రామ పెద్దలు నడుస్తున్నారు .చప్పరంలో నిలబడి భక్తులు ఇచ్చిన కొబ్బరికాయల్ని అమ్మవారి ముందు కొట్టి భక్తులకి ఇచ్చే పూజారులు, బజార్లో అడ్డంగా వచ్చే కరెంటు తీగలని తప్పించే పని వాళ్ళు సిద్ధంగా ఉన్నారు. అంతా గోలగోలగా ఉంది . ఆ పిల్లకు చాలా ఆనందంతో పాటు కొద్దిగా గర్వంగా కూడా ఉంది .గ్రామ పెద్ద మనవరాలు కాబట్టి ఇంత పెద్ద ఊరేగింపుమధ్యలో నిలబడి నడవగలుగుతుంది. చుట్టూ ఉన్న జనం కూడా



తప్పుకొని తనకు దారి ఇస్తున్నారు లేకపోతే ఇది సాధ్యమా అనుకుంటూ ఒకంత గర్వంతోనే నడుస్తుంది అంత రద్దీలో కూడా

★★★ ★★★ ★★★

" కొక్కొరొకో" అంటూ సిన్ను వాళ్ళ ఇంటి ముందున్న వేపచెట్టు మీద కోడిపుంజు కూత వేసింది .సిన్ను మెల్లగా కళ్ళు తెరిచింది .ఇంకా పూర్తిగా తెల్లవార లేదు .కళ్ళు తెరుచుకొని బయటికి చూసిన సిన్నుకి బయట అంతా చీకటిగా ఉంది. ఇంకొంతసేపు నిద్రపోయి నిద్ర లేచిన సిన్ను గబగబా పళ్ళుతోముకుని అమ్మ వేడి నీళ్లు పెడతానన్నా వినకుండా చన్నీళ్లే తలకి పోసుకొని, కొత్త బట్టలు వేసుకొని అరుగు మీద కూర్చుని తల వెంట్రుక చిక్కు తీసుకొని వాళ్ళ నాయనమ్మ దగ్గర రెండు జడలు వేసుకుని చద్దన్నం తిని అమ్మ అప్పుడప్పుడు ఇచ్చిన డబ్బులు తీసుకొని గుడి దగ్గరికి పరిగెత్తింది . తీరాఅక్కడ కెళ్ళి చూస్తే కలలో జరిగిన సీతాలమ్మ తిరుణాల్ల ఆనవాళ్ళు ఏమీ కనపడలేదు. అంత హడావిడిగా తిరణాలు జరిగే చోటులో అటువంటి ఆనవాళ్లు ఏమీ లేకుండా నిశ్శబ్దంగా ఉంది. అసలు అక్కడ జనమే లేదు మరి ఒక ఐదు ఆరుగురుపిల్లలు గుడి ముందున్న వేప చెట్టు కింద ఆడుకుంటున్నారు. ఏందబ్బా ఈరోజు తిరణాలు జరగటం లేదా అనుకుంటూ రామాలయం మెట్లు ఎక్కింది సిన్ను. ఎదురుగా రామాలయం మేడ మీద సిన్నుతాత ఊరి పెద్ద రంగయ్య కూర్చొని ఉన్నాడు .తాతను చూడగానే ప్రాణం లేచి వచ్చింది .

"తాతా....ఏంది ఈ రోజు తిర్నాలు జరగడం లేదా " అని అడిగింది .

"లేదమ్మా ..."అన్నాడు రంగయ్య .

"ఎందుకని తాత"

"మొన్న జరిగిన ఎన్నికల్లో మన ఊరి వాళ్ళు రెండుగా విడిపోయారు కదా ...ఇంకా వాళ్ళు కలవలేదు అందుకని ఈ సంవత్సరం తిరణాలు చేయలేదు .

"ఓటేస్తే జనం సీలి పోతారా..." అమాయకంగా అడిగింది సిన్ను

"నువ్వు ఇంకా చిన్న పిల్లవి ..నీకు ఈ విషయాలు తెలియవు జాగ్రత్తగా ఇంటికి పో అన్నాడు " రంగయ్య

తాత మాటకు ఎదురు చెప్పకుండా ఇంటిదారి పట్టింది. ఆ పిల్ల ముఖంలో ఉన్న ఉత్సాహం అంతా జావగారిపోయి నీరస పడి పోయింది. దిగులుగా ఇంటి వైపు అడుగులు వేసింది

**- ఆవ్వల వెంకటరమణ**



# నక్క శిక్షణా శిబిరం

అప్పటివరకూ ప్రశాంతంగా ఉన్న ఆ అడవిలోకి

పెద్ద పులి ఒకటి ఎక్కణ్ణుంచో వచ్చి చేరింది. దొరికిన జంతువులను దొరికినట్లే చంపి తినేయసాగింది. అప్పటినుండి అన్ని జంతువులూ పులికి దొరకకుండా జాగ్రత్తగా మెలగసాగాయి. అవి అప్రమత్తంగా ఉండటంతో పులికి ఆహారం లభించడం కష్టమైంది.

ఒకరోజు నక్క జింక ఇంటికి వచ్చి, “జింక బావా, జింక బావా! విచ్చలవిడిగా వేట సాగిస్తున్న పెద్ద పులి బారినుండి మన పిల్లల్ని రక్షించుకోవడం కోసం నేనో శిక్షణా శిబిరం ఏర్పాటు చేసాను. అందులో పెద్దపులి బారి నుండి ఎలా తప్పించుకోవాలో మెలుకువలు నేర్పబడతాయి. అందుకోసం ప్రత్యేకంగా పట్నం నుండి ఒక మనిషిని పిలిపించాను. నీ పిల్లల్ని పంపించు. రోజుకి ఇద్దరు, ముగ్గురికి మాత్రమే శిక్షణ లభిస్తుంది. శిక్షణ తర్వాత నెల రోజులపాటు అక్కడే ఉండాలి. రేపటినుండి శిక్షణా శిబిరం ప్రారంభమవుతుంది.” అని చెప్పింది.

జింక సరేనంది. జింకకు చెప్పినట్లే నక్క తత్తిమా జంతువులన్నిటికీ చెప్పింది. అందరూ నక్క చేసిన ఏర్పాట్లకు సంతోషించారు ఒక్క కుందేలు తప్ప! దానికెందుకో నక్క మీద అనుమానం కలిగింది.

“నాకెందుకో నక్క మీద అనుమానంగా ఉంది. అదసలే జిత్తులమారి! పెద్దపులితో కుమ్మక్కైందేమో?” అని తన అనుమానం మిగతా జంతువులకు తెలిపింది.

కుందేలు సలహాను ఆచరించి నక్కను దూరంనుండి అనుసరించ సాగారు అందరూ. నక్క అందరికీ చెప్పిన తర్వాత రహస్యంగా అడవిలో ఉత్తర దిక్కుకి ప్రయాణమై పులి నివాసం వద్దకు చేరుకుంది.

“పులి రాజా! శిక్షణా శిబరం నిర్వహిస్తున్నట్లు అందరికీ చెప్పాను. నాతోపాటు వచ్చిన వాళ్ళను మీకు అప్పచెప్తాను సరేనా! తమరు మాటిచ్చినట్లు నా వాటా నాకు ఇవ్వాలి సుమా!” అంది జిత్తులమారి నక్క.

నక్కను రహస్యంగా అనుసరిస్తున్న జంతువులకు

విషయం పూర్తిగా అర్థమై పోయింది. మరుసటి రోజు నక్క జింక వద్దకు రావడమే తడువుగా అన్ని జంతువులూ మూకుమ్మడిగా దానిమీద దాడి చేసి చంపేసాయి. తమ రక్షణ తామే ఏర్పాటు చేసుకోవడంతో పెద్దపులికి ఆహారం దొరక్క మరో అడవికి వెళ్ళిపోయింది.

**-దివాకర్ల పద్మావతి**

★★★★★

సుమబాల
పిల్లల మాస పత్రిక






# ఉప్పు మూట-దూది మూట

అ ఒక రాజ్యంలో రాజుగారు పోటీ పెట్టారు. ఒక వింత తమాషా అయిన పోటీ అది. ఒక దూది మూట పెట్టాడు. ఒక ఉప్పు మూట పెట్టాడు. కొంత దూరంలో ఒక సూచికను ఏర్పాటు చేసి ఎవరు మూటను మోసుకొని ఆ సూచిక వరకు వెళ్ళి తిరిగి ఆ మూటతో తిరిగి వస్తారో వారికి బహుమతి ఇస్తానని ప్రకటించాడు. చాలామంది ఇదేం పోటీ? అని హేళనగా నవ్వుకుంటూ వెళ్ళిపోయారు. ఇద్దరు మాత్రం పోటీకి వచ్చారు. వాళ్ళల్లో ఒకడు ఉప్పు మూట తీసుకున్నాడు. మరి యొకడు దూది మూటను తీసుకున్నాడు. అందరూ వీరువురను యగాదిగా చూశారు. ఉప్పు మూట ఎంత బరువు ఉంటుంది? రాజుగారు చెప్పిన స్థలం వరకు వెళ్లి తిరిగి ఉప్పు మూటను మోసుకొని రాగలరా? అని నవ్వుకున్నారు. అతను మాత్రం ఏమాత్రం ఆలోచించక ఉప్పుమూటను మరి యొకడు దూది మూటను భుజాన వేసుకొని మెల్లగా నడవడం ప్రారంభించారు. దూది చాలా తేలిక కావున దూది మోస్తున్న మనిషి వేగంగా వెళుతున్నాడు. ఉప్పు మోస్తున్న వ్యక్తి మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ పోతున్నాడు. అతని వల్ల కావడం లేదు. కానీ ఇంతలో వర్షం మొదలైంది. వర్షానికి ఉప్పు కరుగుతూ కరుగుతూ బరువు తగ్గడం ప్రారంభించింది దూది మోస్తున్న వ్యక్తికి నీళ్లలో తడవడం వలన దూది బరువు ఎక్కసాగింది. అతను తిరిగి ప్రయాణించలేక ఒకచోట చితికిల పడ్డాడు. ఉప్పు మోస్తున్న వ్యక్తికి బాగా బరువు తగ్గి రాజుగారు చెప్పిన ఆ స్థలసూచిక వరకు వెళ్లి తిరిగి తన గమ్యస్థానానికి చేరుకున్నాడు. దూది మోస్తున్న వ్యక్తి అసలు రానేలేదు. రాజుగారు అతనిని విజేతగా ప్రకటించడంతో ప్రజలంతా హర్షధ్వనాలు చేశారు. రాజుగారు అతన్నిఅడిగారు ఉప్పు బరువు కదా? మరి నువ్వు ఎందుకు ఉప్పుమూటనే తీసుకున్నావు. దూది తేలిక కదా తీసుకోలేదే? అన్నారు. అందుకు అతను వర్షాకాలం తప్పకుండా వర్షం వస్తుందని నాకు నమ్మకం. వర్షంలో ఉప్పు తడిస్తే కరిగిపోతుంది. బరువు తగ్గుతుంది. వర్షంలో దూది తడిస్తే బరువు పెరుగుతుంది. అందుకే నేను ఆలోచించి కొద్ది దూరం బరువైనా పర్లేదని ఉప్పుమూటని తీసుకొని వెళ్ళాను. ఇది మహారాజా అసలు సంగతి" అన్నాడు నమస్కరిస్తూ. అతని తెలివికి రాజు గారు ఎంతో సంతోషించి అతనికి బహుమతిని అందజేశారు.

**ఏ. ఉషారాణి**

## కథ



# పొగరు బోతు

ఒక అడవిలో జం తు వులు కలిసి ఉం డేవి. ఆ అడవికి ము సలి పులి రాజు.

ఆ అడవిలో ఒక పొగరు బోతు జిం క ఉం డేది. అం దరికం టే తానే ఎక్కు వ తెలివి మం తు రాలు ను అను కు నేది. ఎవరిమాట వినేది కాదు . ఆ జిం క

ఒకరోజుమొక్క ల మధ్య న ఆడు కుం టూ పులి రాజుకు కనిపిం చిం ది. పులి రాజు జిం కతో, ,జిం క తమ్ము డూ అలా మొక్క ల మధ్య ఆడ వద్దు . ఎం దు కం టే వేటగాడు గోతి తవ్వి మాటమాటు వేస్తాడు .

మనలోని ఒక జం తు వు గోతిలో పడు తుం ది. వేటగాడు తీసు కెళ్లి చం పేస్తాడు , అం ది. జిం కమాత్రం అదం తా చాదస్తం అను కుం ది. .

ఒకరోజు వేటగాడు ఆ అడవిలో గోతి తవ్వి మట్టి కప్పి మొక్క లు నాటి ఉం చాడు . పొగరు బోతు జిం క వాటి మధ్య కు వెళ్లి ఆడు కుం టూ గోతిలో పడిం ది., రక్షిం చం డి, అం టూ అరిచిం ది.

అది విని పులి రాజు అక్క డికి వచ్చిం ది. ఉపాయం ఆలోచిం చి అటు వైపు వెళు తు న్న ఏను గు ను పిలిచి జిం కను పైకి తీయమం ది.. ఏను గు తొం డము తో జిం కను లాఘవము గా పైకి తీసిం ది.

పులి రాజు ఏను గు కు అం తా చెప్పిం ది. ఏను గు జిం కతో ,పులి రాజు ఎం తో అను భవం కలది. అను భవగ్యు ల సలహా పాటిం చకుం టే ప్రమాదం జరు గు తుం ది, అం ది

జిం క పొగరు అణిగిం ది. తన తప్పు ను ఒప్పు కొని పులి రాజుకు క్షమాపణ, ఏను గు కు ధన్య వాదాలు చెప్పిం ది.

అప్ప టినుం డి పెద్దలమాటను గౌరవిం చ సాగిం ది.

**.......ఐతాచం ద్రయ్య**




# అనగనగా కొన్ని నక్షత్రాలు

అనగనగా కొన్ని నక్షత్రాలు, తోచీ తోచక ఏవో కథలు చెప్పుకుంటున్నాయి. అపుడపుడే సూరీడు పడమటి కొండకు చేరుకున్నాడు.ఆ సందె చీకట్లలో, 11 ఏళ్ళ చిన్నారి కావేరి ఊరవతల ఏటి ఒడ్డున కూర్చుంది. తన చేతిపై అమ్మ కొట్టిన దెబ్బలు చూసుకుంటూ ఏడుస్తోంది.

చిన్నప్పుడు ఎన్నో కథలు చెప్పి ముద్దు చేసిన అమ్మ, ఈ మధ్య పెద్దవుతుంటే "ఇది చేయకు, అది చేయకు. అలా చెప్పకుండా బయటికి వెళ్ళిపోకు." అంటూ తెగ తిట్టేస్తోంది.

"నా ఇష్టం, నాకామాత్రం తెలియదా ఏంటి ?" అనుకుంటూ నడుస్తుంటే, ఏట్లోని నీళ్ళల్లో మిల మిలా మెరుస్తూ కొన్ని నక్షత్రాలు కనపడ్డాయి. తల పైకెత్తి ఆకాశంలో మెరిసే నక్షత్రాలను అబ్బురంగా చూసింది కావేరి! "చందమామ,నక్షత్రాలు షికారు కొచ్చాయంటూ" అమ్మ చిన్నప్పుడు చెప్పిన కథ గుర్తుకు రాగా ఏడుపొచ్చింది కావేరికి ! కళ్ళు తుడుచుకుంటూ పైకి చూసింది.

"అరెరే,నక్షత్రాలేమయ్యాయి?" అనుకుంటుంటే, నల్లటి మబ్బులు పక్కకు వెళ్ళి, దూరంగా కొన్ని నక్షత్రాలు మిణుకు మిణుకుమంటున్నాయి. వాటిని చూస్తూ,ముందుకు నడుస్తున్న కావేరికి దూరంగా కొన్ని కుక్కల అరుపులు విన్పించాయి. చుట్టూ చీకటి, అక్కడక్కడా వీధి దీపాలు వెలుగుతున్నాయి!

ఇలా ఇంత దూరం చెప్పకుండా వచ్చి ఉండకూడదనుకుంటూ, భయంతో పరుగు మొదలు పెట్టిన కావేరి కళ్ళల్లో ఏదో వెలుగు పడింది. గట్టిగా అరుస్తూ కళ్ళు మూసేసుకుంది!

కాసేపటికి,తల మీద నెమ్మదిగా నిమురుతున్న చేతిని పట్టుకుని "నాన్నా!!" అంటూ అరిచింది. ఆ వెనుకనే స్కూటర్ పక్కన వెక్కి వెక్కి ఏడుస్తున్న అమ్మని చూడగానే, పరుగెత్తుకు పోయి తల్లిని చుట్టేసుకుంది!

"ఇంకెప్పుడూ అలా,ఈ రోజు పొద్దుటిలా చెప్పకుండా బయటికి వెళ్ళను. ఇలా ఇప్పటిలా, చెప్పకుండా ఇంట్లోనుంచి వచ్చేయనమ్మా!" అంటున్న కావేరిని, ఓదారుస్తున్న తన తల్లిదండ్రులని చూసిన ఆకాశంలోని నక్షత్రాలు,

"అదీ సంగతి,చిన్న పిల్లలు తల్లి తండ్రులకు చెప్పకుండా బయటికి వెళ్ళకూడదు. అలా దూకుడుగా ఉండకూడదు! ఎన్ని ఇబ్బందులు వస్తాయో కదా?చిన్నారి కావేరి కథ ఇంటికి, మనం చందమామ దగ్గరికి." మిణుకు మిణుకుమంటూ నక్షత్రాలన్నీ చందమామ వైపుగా సాగిపోయాయి!

**ఆచంట సుధాకల్యాణి**

# సైన్స్ కథలు ..



# కోపర్నికస్

సుమారు 1508లో, నికోలస్ కోపర్నికస్ సూర్యకేంద్రక గ్రహ వ్యవస్థకు సంబంధించిన తన సొంత ఖగోళ నమూనాని అభివృద్ధి చేశాడు. సుమారు 1514లో, అతను తన పరిశోధనలను 'కమెంటారియోలస్'లో పంచుకున్నాడు . ఈ అంశంపై అతని రెండవ పుస్తకమైన ' డి రెవల్యూషన్స్ ఆర్బియం కోలెస్టియం'ను , ఫ్రాంబోర్క్‌లో మే 24, 1543న అతను మరణించిన దశాబ్దాల తర్వాత రోమన్ కాథలిక్ చర్చి నిషేధించింది.

ప్రఖ్యాత ఖగోళ శాస్త్రవేత్త నికోలస్ కోపర్నికస్ (పోలిష్ భాషలో మికోలాజ్ కోపర్నిక్) 1473, ఫిబ్రవరి 19న జన్మించారు. పశ్చిమ ప్రష్యాలోని టోరున్‌లో నివసించే సంపన్న రాగి వ్యాపార కుటుంబమైన నికోలస్ కోపర్నికస్ సీనియర్ మరియు బార్బరా వాట్జెన్‌రోడ్‌లకు జన్మించిన నాల్గవ మరియు చిన్న సంతానం ఆయన. సాంకేతికంగా కోపర్నికస్ జర్మన్ వారసత్వానికి చెందినవారు. ఆయన జన్మించేనాటికి, టోరున్ పోలాండ్‌లో విలీనమై, ఆయనను పోలిష్ సామ్రాజ్యం కింద పౌరుడిగా చేసింది. జర్మన్ కోపర్నికస్ మాతృభాష, కానీ కొంతమంది పండితులు ఆయన కొంత పోలిష్ కూడా మాట్లాడారని నమ్ముతారు.

1480ల మధ్యలో, కోపర్నికస్ తండ్రి కన్నుమూశారు. అతని మేనమామ, వార్మియా బిషప్ అయిన లూకాస్ వాట్జెన్‌రోడ్, ఉదారంగా తండ్రి పాత్రను స్వీకరించి, కోపర్నికస్‌కు సాధ్యమైనంత ఉత్తమ విద్య అందేలా చూసే బాధ్యతను స్వయంగా తీసుకున్నారు. 1491లో, కోపర్నికస్ క్రాకోవ్ విశ్వవిద్యాలయంలో చేరి, అక్కడ చిత్రకళ మరియు గణితశాస్త్రం అభ్యసించారు. అతనికి విశ్వంపై కూడా ఆసక్తి పెరిగింది మరియు ఆ అంశంపై పుస్తకాలను సేకరించడం ప్రారంభించాడు.

దశాబ్దం మధ్య నాటికి, కోపర్నికస్ ఫ్రాంబోర్క్ కేథడ్రల్‌లో కానన్ పదవిని పొంది, తన జీవితాంతం ఆ ఉద్యోగంలోనే కొనసాగాడు. అది ఒక అదృష్టకరమైన పరిణామం: కానన్ పదవి అతనికి నచ్చినంత కాలం తన చదువును కొనసాగించడానికి నిధులు సమకూర్చుకునే అవకాశాన్ని కల్పించింది. అయినప్పటికీ, ఆ ఉద్యోగం అతని దినచర్యలో చాలా భాగాన్ని ఆక్రమించింది; అతను తన ఖాళీ సమయంలో, అడపాదడపా మాత్రమే తన విద్యా సంబంధిత ఆసక్తులను కొనసాగించగలిగాడు.

1496లో, కోపర్నికస్ సెలవు తీసుకుని ఇటలీకి ప్రయాణించి, అక్కడ బోలోగ్నా విశ్వవిద్యాలయంలో మత న్యాయశాస్త్ర కోర్సులో చేరాడు. అక్కడ, అతను ఖగోళ శాస్త్రవేత్త డొమెనికో మరియా నోవారాను కలిశాడు —— అది ఒక కీలకమైన కలయిక, ఎందుకంటే

# సైన్స్ కథలు ..



వారిద్దరూ ఖగోళ శాస్త్రానికి సంబంధించిన ఆలోచనలను, పరిశీలనలను పంచుకోవడం ప్రారంభించి, చివరికి ఒకే ఇంట్లో నివసించడం మొదలుపెట్టారు. చరిత్రకారుడు ఎడ్వర్డ్ రోసెన్ ఈ సంబంధాన్ని ఈ విధంగా వర్ణించారు: “నోవారాతో సన్నిహిత సంబంధం ఏర్పరచుకోవడం ద్వారా, కోపర్నికస్ బహుశా తన జీవితంలో మొదటిసారిగా, తాను ఎంచుకున్న అధ్యయన రంగాలలో అత్యంత ప్రముఖుడైన ప్రాచీన రచయిత [జ్యోతిష్య శాస్త్రవేత్త క్లాడియస్ టోలెమీ] యొక్క అధికారాన్ని సవాలు చేయడానికి సాహసించిన ఒక మేధస్సును కలుసుకున్నాడు.”

1501లో, కోపర్నికస్ పాడువా విశ్వవిద్యాలయంలో ప్రాక్టికల్ మెడిసిన్ చదవడానికి వెళ్ళాడు. అయితే, అతని కానన్ పదవి నుండి తీసుకున్న రెండేళ్ల సెలవు గడువు ముగింపు దశకు చేరుకోవడంతో, అతను డిగ్రీ సంపాదించేంత కాలం అక్కడ ఉండలేదు. 1503లో, కోపర్నికస్ ఫెరారా విశ్వవిద్యాలయంలో చేరి, అక్కడ కానన్ చట్టంలో డాక్టరేట్ సంపాదించడానికి అవసరమైన పరీక్షలు రాశాడు. అతను హడావిడిగా తన స్వదేశమైన పోలాండ్‌కు తిరిగి వచ్చి, అక్కడ కాననన్‌గా తన పదవిని తిరిగి చేపట్టి, ఒక ఎపిస్కోపల్ ప్యాలెస్‌లో తన మామతో తిరిగి కలిశాడు. కోపర్నికస్ తరువాతి చాలా సంవత్సరాలు లిడ్జ్‌బార్క్–వార్మిన్స్కి నివాసంలోనే ఉంటూ, పని చేస్తూ, అనారోగ్యంతో ఉన్న తన వృద్ధ మామను చూసుకుంటూ, ఖగోళ శాస్త్రాన్ని అన్వేషించాడు.

1510లో, కోపర్నికస్ ఫ్రాంబోర్క్ కేథడ్రల్ చాప్టర్‌లోని ఒక నివాసానికి మారారు. ఆయన తన జీవితాంతం అక్కడే కాననన్‌గా నివసించారు. లిడ్జ్‌బార్క్–వార్మిన్స్కిలో గడిపిన కాలమంతా, కోపర్నికస్ ఖగోళ శాస్త్రాన్ని అధ్యయనం చేస్తూనే ఉన్నాడు. అతను సంప్రదించిన మూలాలలో రెజియోమోంటానస్ యొక్క 15వ శతాబ్దపు రచన ‘ ఎపిటోమ్ ఆఫ్ ది అల్మాగెస్ట్’ కూడా ఒకటి . ఇది టోలెమీ విశ్వ నమూనాకు ఒక ప్రత్యామ్నాయాన్ని అందించింది మరియు కోపర్నికస్ పరిశోధనను గణనీయంగా ప్రభావితం చేసింది.

సుమారు 1508 నాటికి, కోపర్నికస్ తన సొంత ఖగోళ నమూనాని, అంటే సూర్యకేంద్రక గ్రహ వ్యవస్థను అభివృద్ధి చేయడం ప్రారంభించాడని పండితులు నమ్ముతారు. క్రీ.శ. రెండవ శతాబ్దంలో, ఖగోళ వస్తువులు భూమి చుట్టూ ఒక స్థిరమైన వృత్తాకార చలనంలో తిరుగుతాయన్న అరిస్టాటిల్ ఆలోచన నుండి గణనీయంగా విభిన్నంగా, టోలెమీ వికేంద్రక వృత్తాకార చలనాలు మరియు ఎపిసైకిల్స్‌తో కూడిన ఒక జ్యామితీయ గ్రహ నమూనాని కనుగొన్నాడు. అటువంటి వైరుధ్యాలను సమన్వయం చేసే ప్రయత్నంలో, కోపర్నికస్ యొక్క సూర్యకేంద్రక సౌర వ్యవస్థ, సౌర వ్యవస్థకు కేంద్రంగా భూమికి బదులుగా సూర్యుడిని పేర్కొంది. తదనంతరం, ప్రతి గ్రహం యొక్క కక్ష్య పరిమాణం మరియు వేగం సూర్యుడి నుండి దాని దూరానికి అనుగుణంగా ఉంటుందని కోపర్నికస్ విశ్వసించాడు.

అతని సిద్ధాంతం విప్లవాత్మకంగా పరిగణించబడి, వివాదాలను ఎదుర్కొన్నప్పటికీ, సూర్యకేంద్రక వ్యవస్థను ప్రతిపాదించిన మొదటి ఖగోళ శాస్త్రవేత్త కోపర్నికస్ కాదు. శతాబ్దాల క్రితం, క్రీస్తుపూర్వం మూడవ శతాబ్దంలో, సామోస్‌కు చెందిన ప్రాచీన గ్రీకు ఖగోళ శాస్త్రవేత్త అరిస్టార్కస్, సూర్యుడిని ఒక కేంద్ర యూనిట్‌గా, దాని చుట్టూ తిరిగే భూమిని గుర్తించాడు. కానీ కోపర్నికస్ కాలంలో సూర్యకేంద్రక సిద్ధాంతం తిరస్కరించబడింది, ఎందుకంటే టోలెమీ ఆలోచనలు భూ–ఆధారిత సౌర వ్యవస్థ సిద్ధాంతానికి గట్టిగా మద్దతు ఇచ్చిన ప్రభావవంతమైన రోమన్ కాథలిక్ చర్చిచే ఎక్కువగా ఆమోదించబడ్డాయి. అయినప్పటికీ, గ్రహాల స్థానాలను లెక్కించడానికి మరింత సమర్థవంతమైన సూత్రాన్ని చేర్చడంతో, కోపర్నికస్ యొక్క సూర్యకేంద్రక వ్యవస్థ అరిస్టార్కస్ వ్యవస్థ కంటే మరింత వివరంగా మరియు కచ్చితమైనదిగా నిరూపించబడింది.

★★



# నీతి చంద్రిక కథలు






ఆచార్య ఇరపని

ఒక ఊరిలో దేవశర్మ అనే కుత్సిత సన్యాసి ఉండేవాడు. అతడు ఆశపోతు అయినా కోరికలేమీ లేనివాడులాగా నటిస్తుండేవాడు. వేదాంతార్థాలు బోధిస్తూ ఉండేవాడు. అతడి ఉపన్యాసాలు వినటానికి ఎందరో వచ్చేవారు. వారు దక్షిణగా ఇచ్చే దానిని అసలు తనకు తీసుకోవటం ఇష్టమే లేనట్లు నటిస్తూ తీసుకునేవాడు. ఆ వచ్చిన ధనాన్ని తన దగ్గరున్న బొంతలో దాచేవాడు. ఆ బొంత ఎవరికీ ఇవ్వక ఎక్కడికి వెళ్లినా మోసుకొని వెళ్లేవాడు.

అతడు ఒకరోజు ప్రజలకు ఆనందం కలిగే విధంగా మోక్ష ధర్మాలని బోధిస్తుండగా ఒక మాయగాడు అతడి ధనాన్ని దొంగిలించాలనే బుద్ధితో అతడి దగ్గరకొచ్చి సాష్టాంగ నమస్కారం చేసి చేతులు జోడించి సన్యాసికి కనిపించే విధంగా పక్కగా నిలబడ్డాడు. దేవశర్మ చెప్పే ధర్మాలపట్ల చాలా ఆసక్తి కలవాడిలా వింటూ తాదాత్మ్యతతో ఉన్నట్లు చూస్తూ ఎప్పటి నుండో తనకున్న సందేహాలన్నీ ఈ ఉపన్యాసంతో తొలగిపోతున్నాయి అనే భావన కలిగే విధంగా, చెప్పిన మాటలను పొగిడేవాడిలా తల ఊపుతూ, ఎలాంటి అంతరాయం సహించనివాడిలా అక్కడివారి మాటలకు విసుగు చెందినవాడిలా కనుబొమ్మలు ముడుస్తూ, అధిక ప్రసంగం ఆపమని అక్కడి వారికి సైగ చేస్తూ, ఆనందంలో లీనమైనవాడిలా ఆనందభాష్పాలు రాలుస్తూ గొప్పగా నటిస్తున్నాడు. ఉపన్యాసం తర్వాత అక్కడున్న జనం సన్యాసి దగ్గరకు రాబోగా స్వామివారు బాగా అలసిపోయున్నారు, కొంచెం దూరంగా ఉండండి, భిక్ష తర్వాత రండి అని వారిని పంపేసి స్వామి పక్కన నిలబడి నెమ్మదిగా విసనకర్రతో స్వామి వారికి వీస్తూ ఉన్నాడు. అప్పుడు ఆ యోగి అతడిని ఆదరంగా చూస్తూ 'నువ్వెవరివి, నన్నెందుకు భక్తితో సేవిస్తున్నావు, నా వలన ఏం ప్రయోజనం ఆశిస్తున్నావు' అని అడిగాడు. దానికతడు 'నేను ఆషాడభూతి అనేవాడిని, తమ దగ్గర ఎవరి దగ్గర లేని వేదాంతార్థం అనే రహస్యధనం ఉంది, మీకు సేవ చేసి దానిని పొందాలనుకుంటున్నాను, నన్ను



# నీతి చంద్రిక కథలు

శిష్యుడిగా స్వీకరించి నా కోరిక తీర్చండి, మరేమీ కోరను' అన్నాడు. అలాగే కానివ్వమన్నాడు సన్యాసి. ఎంతో వినయభయభక్తులతో సన్యాసిని సేవిస్తూ అతడితోపాటు దేశాటన చేయసాగాడు ఆషాడభూతి.

ఒకరోజు ఆ ఇద్దరూ దారిలో నడిచి వెళుతుండగా ఆషాడభూతి సన్యాసిని చేరి ' ఓ స్వామి! నిన్న రాత్రి మనం ఏ ఇంట్లో నిద్రపోయామో వారి గడ్డిపరక నా గుడ్డనంటి వచ్చింది. తృణమైనా ఇతరులది తీసుకోకూడదు. వేగంగా వెళ్లి ఈ గడ్డిపరకను వారికిచ్చి వస్తాను' అని వెనక్కి వెళ్లాడు. కొంతసేపటికి వచ్చి గురువుని కలిశాడు. అతడిని చూచి సన్యాసి ఇతడు కోరికలు లేనివాడు, మంచివాడు, నమ్మదగినవాడు అని భావించి బొంత మోయటానికి బద్ధకించి అతడితో 'ముసలితనం కారణంగా బలహీనుడనయ్యాను. ఈ బొంత మోయలేకున్నాను, దీనిని జాగ్రత్తగా తీసుకురా ' అని ఆ బొంతను ఆషాడభూతి కిచ్చాడు. ఆషాడభూతి ఎంతో సంతోషించినవాడై వినమ్రుడై మహాప్రసాదమని తీసుకొని ఇంకా ఎక్కువ శ్రద్ధతో అతడిని సేవిస్తున్నాడు. అవసరమైనప్పుడు ఆ బొంతను ఆ సన్యాసికి పరుపుగా, చలికి కప్పుకునేందుకు వాడుతూ ఇంకా నమ్మకం పెరిగే విధంగా నటిస్తున్నాడు.

ఒకరోజు వారు ఒక దారిలో వెళుతుండగా సాయం సంధ్య అయ్యింది. సమీపంలోని జలాశయానికి వెళ్లి సన్యాసి ఆచమనం చేస్తుండగా ఆ సమీపంలో ఒడ్డున రెండు పొట్టేళ్ళు కొండలు ప్రతిధ్వనించేటట్లు తలలు ఢీకొంటూ భయంకరంగా యుద్ధం చేస్తున్నాయి. అలా తలలు ఢీకొట్టడం కారణంగా వాటి తలల నుంచి కారిన రక్తం క్రిందపడి గడ్డకట్టగా దానిని ఒక నక్క చూచి మాంసపుముక్కనుకుంది. ఆ రెండు పొట్టేళ్ళు ఢీకొట్టుకోవటానికి వెనక్కి పోగా ఆ నక్క ఆశతో ఆ మధ్యకుపోయి దానిని తింటుండగా ఆ పొట్టేళ్ళు రెండూ వచ్చి ఢీకొట్టడంతో ఆ నక్క వాటి మధ్యలో పడి చచ్చింది. దానిని చూచిన సన్యాసి మాంసపు మీది అత్యాశ నక్కకి ఈ పరిస్థితి కలిగించింది కదా, లోభాన్ని మించిన దుర్గుణం మరొకటి లేదు కదా! అనుకున్నాడు.

తీరానికి వచ్చి శిష్యుడు కనబడక ఆషాడభూతి అని బిగ్గరగా పిలిచాడు. పరికించి చూశాడు. ఆ దారిన వచ్చేపోయేవారికి అతడి గుర్తులు చెప్పి బొంత మోసుకొని పోతున్నవాడిని చూశారా అని అడిగాడు. అడిగి అడిగి వెతకి వెతకి అలిసిపోయి చివరకు తననా ఆషాడభూతి మోసగించాడని తెలుసుకున్నాడు. పొట్టేళ్ళ యుద్ధం కారణంగా నక్క, ఆషాడభూతి వలన తాను స్వయంకృతాపరాధం వలన చెడిపోయాము, ఇంకేమి చేయగలం అనుకున్నాడు.

అందరికీ సన్యాసి మాయమాటలు చెప్పి గ్రహించిన ధనాన్ని మరొకడు అతడినే నమ్మించి కాజేశాడు. ఈ కథ వలన కష్టపడకుండా వచ్చిన ధనం పరులపాలవుతుందని తెలుస్తుంది. దురాశ ఎవరికైనా కష్టాన్నే కలిగిస్తుంది. అతి వినయం చూపేవారిని నమ్మకూడదని ఈ కథ తెలియజేస్తుంది.

**-ఆచార్య ఇరపని మాధవి**

## బాల గేయం

వానా వానా వల్లప్ప,

చేతుల చాచు చెల్లప్ప,

తిరుగు తిరుగు తిమ్మప్ప,

తిరుగలేను నరసప్ప



# రాము - రోబో





వేసవి కాలం కావటం తో , మామిడి పళ్ళు కోసుకోవటానికి రాము రోబోతో కలిసి ఒక రోజు మామిడి తోటకు వెళ్ళాడు

# రోబో కథలు




అక్కడ కొంత మంది దొంగలు మామిడి పళ్ళు కోసుకుని బస్తాలకు ఎత్తుకుని పారిపోవటం చూసారు వాళ్ళు



రాము రోబోలు ధైర్యంగా వాళ్ళతో పోరాడి మామిడి పళ్ళను కాపాడి , తోట కలిగిన రైతుకు అప్పగించారు . దానితో మామిడి తోట రైతు సంతోషించి వారికి మామిడి పళ్ళు బహుమతిగా ఇచ్చాడు

# విక్రమార్క భేతాళ కథలు






## అతిరథ మహారధులు

పట్టువదలని విక్రమార్కుడు మరలా స్మశానం చేరుకుని చెట్టుపైన ఉన్న బేతాళుని బంధించి తనభుజంపైన చేర్చుకుని మౌనంగా నడవసాగాడు.

శవాన్ని ఆవహించిఉన్నబేతాళుడు “భళా విక్రమార్క నీపట్టుదల మెచ్చదగినది. నాకు మన పురాణ,ఇతిహాసాలలోని అతిరథ మహారథుల గురించి తెలుసుకోవాలని ఉన్నది సకలకళావల్లభుడవైన నీవు నాకు తెలియజేయి తెలిసిచెప్పకపోయావో మరణిస్తావు “అన్నాడు.

“ బేతాళాఅతిరథ మహారథులు..అంటే..ఎవరు..?

అతిరథ మహారథులందరూ వచ్చారని మనం అంటూ, ఉంటాం...

యుద్ధంలో పాల్గొనే యోధుల యొక్క సామర్థ్యాన్ని తెలిపే పేర్లివి.

ఇందులో 5 స్థాయిలున్నాయి. అవి...

రథి,అతిరథి,మహారథి,అతి మహారథి,మహామహారథి.

★ 1) రథి..

ఏక కాలంలో 5,000 మందితో యుద్ధం చేయగలడు.

# భేతాళ కథలు



సోమదత్తుడు,సుదక్షిణ,శకుని,శిశుపాల,ఉత్తర, కౌరవుల్లో 96మంది,

శిఖండి,ఉత్తమౌజులు,ద్రౌపది కొడుకులు –వీరంతా.. రథులు.

★ 2) అతి రథి (రథికి 12రెట్లు).

60,000మందితో ఒకే సారి యుద్ధం చేయగలడు.

లవకుశులు,కృతవర్మ,శల్య,కృపాచార్య,భూరిశ్రవ,ద్రుపదయుయుత్సు,

విరాట,అకంపన,సాత్యకి,దృష్టద్యుమ్న,కుంతిభోజ,ఘటోత్కచ,ప్రహస్త,

అంగద,దుర్యోధన,జయద్రథ,దుశ్శాసన,వికర్ణ,విరాట, యుధిష్ఠిర,నకుల,

సహదేవ,ప్రద్యుమ్నులు వీరంతా..అతిరథులు.

★ 3) మహారథి (అతిరథికి 12రెట్లు).

7,20,000 మందితో ఒకే సారి యుద్ధం చేయగలయరు.

రాముడు,కృష్ణుడు,అభిమన్యుడు,వాలి,అంగద,అశ్వత్థామ,అతికాయ,భీమ,కర్ణ,అర్జున,భీష్మ,ద్రోణ,కుంభకర్ణ,సుగ్రీవ,జాంబవంత,రావణ,భగదత్త,నరకాసుర,లక్ష్మణ,బలరామ,జరాసంధులువీరంతా..మహారథులు.

★ 4) అతి మహారథి (మహారథికి 12రెట్లు).

86,40,000 (ఎనభై ఆరు లక్షల నలభైవేలు) మందితో ఒకేసారి యుద్ధం చేయగలరు.

ఇంద్రజిత్తు,పరశురాముడు,ఆంజనేయుడు,వీరభద్రుడు, భైరవుడు –వీరు..అతి మహారథులు.

రామరావణ యుద్ధంలో పాల్గొన్నది ఇద్దరే ఇద్దరు అతి మహారథులు,అటు ఇంద్రజిత్తు –ఇటు ఆంజనేయుడు.

రామలక్ష్మణ రావణ కుంభకర్ణులు మహారథులు మాత్రమే.

★ 5) మహామహారథి (అతిమహారథికి 24రెట్లు) .

ఏకకాలంలో 207,360,000

(ఇరవై కోట్ల డెబ్బై మూడు లక్షల అరవై వేలు) మందితో ఏకకాలంలో యుద్ధం చేయగలరు.

బ్రహ్మ విష్ణు మహేశ్వరులు,దుర్గా దేవి,గణపతి మరియు సుబ్రహ్మణ్య స్వామి,వీరంతా..మహామహారథులు.

మహామహారథులలో అమ్మవారు కూడా ఉండడం విషేషం.

హిందూ ధర్మంలోనున్న మహిళా సాధికారతకు నిదర్శనం. మహిళ..యుద్ధంలో పాల్గొన్న సంగతే ఇతర మతాల్లో మనకు కనిపించదు.

అలాంటిది, ఒక మహిళయైన దుర్గా దేవి ఏకంగా ఇరవైకోట్ల మంది కంటే ఎక్కువ మందితో యుద్ధం చేయగల సామర్థ్యం కలిగి ఉన్నట్టుగా గుర్తించడం మామూలు విషయం కాదు “అన్నాడు విక్రమార్కుడు.

అతనికి మౌనభగంకావడంతో శవంతోసహ మాయమైన బేతాళుడు మరలా చెట్టుపైకిచేరాడు.

పట్టువదలని విక్రమార్కుడు బేతాళునికై మరలా వెనుతిరిగాడు.

★★★

# చూపించాల్సిన సినిమా



ఇవాల్టి రోజున ఎటువంటి సినిమాలు వస్తున్నాయో అందరికి తెలిసిందే , వాటి వాటిని చూసి  పిల్లలు ఏమి నేర్చుకుంటున్నారో  కూడా అందరికి తెలుసు . సినిమా చెడ్డది కాదు .మంచి సినిమా పిల్లలకు చూపిస్తే దానివల్ల ఎంతో  ప్రయోజనం  కుడా ఉంటుంది . అందుకే ఇక్కడ మంచి సినిమాలను పరిచయం చేస్తున్నాము .




. ధర్మయ్య (మాస్టర్ దేవానంద్), సత్యం (మాస్టర్ సురేంద్ర) లు స్నేహితులు, భవానీ ప్రసాద్ ( జగ్గయ్య ) గారికి అభిమాన విద్యార్థులు. సత్యం ధనవంతుడైన భూషయ్య ( మిక్కిలినేని ) కుమారుడు. ధర్మయ్య కూలీ కోటయ్య ( గుమ్మడి వెంకటేశ్వర రావు ) కుమారుడు. నాగరాజు, అల్లరి పిల్లవాడు, గ్రామ ప్రెసిడెంటు పాపయ్య ( నాగభూషణం ) కుమారుడు. భూస్వాములు పాపయ్య, భూషయ్యల మధ్య శత్రుత్వం వారి పిల్లల జీవితాల్లో కూడా ప్రతిబింబిస్తుంది. సర్కస్ షో కోసం టిక్కెట్లు కొనే విషయంలో నాగరాజు సత్యంను సవాలు చేస్తాడు. సత్యం తన తల్లిదండ్రులు భూషయ్య, శాంతమ్మ (హేమలత) నుండి డబ్బు సంపాదించలేక పోతాడు. డబ్బు సంపాదించే ప్రణాళికలో భాగంగా, సత్యం ఆత్మహత్య చేసుకున్నట్లు ధర్మయ్య అబద్ధం చెబుతాడు. శాంతమ్మ ఆ వార్త విని షాక్‌తో చనిపోతుంది. దాంతో సత్యం, ధర్మయ్యలు మరలా అబద్ధం చెప్పకూడదని నిర్ణయించుకుంటారు.


అమ్మోనియా ఎరువులో ఉప్పు కలపడం గురించి ప్రసాద్ పాపయ్యపై కేసు పెడతాడు. ధర్మయ్య కలెక్టర్కు చెప్తాడు. ఇది పాపయ్య తన ప్రతిష్ఠ కోల్పోతాడు. కోటయ్యకి ఉద్యోగంపోతుంది. తన తండ్రి కోపం బారిన పడకుండా ఉండేందుకు ధర్మయ్య, ఇంటి నుండి తప్పించుకొని భూషయ్య పశువుల ఇంట్లో దాక్కున్నాడు. కోటయ్య తన కొడుకు కోసం వెతుకుతూ పశువుల పాకలోకి దీపంతో వస్తాడు. అక్కడ గడ్డి అంటుకుంటుంది. భూషయ్య ముఠా కోటయ్యను పట్టుకుని, పాపయ్యే అతణ్ణి పంపించి ఉంటాడని తప్పుగా అర్థం చేసుకుంటారు. సత్యం అత్తికి రక్షణగా వచ్చి కోటయ్యను కాపాడటానికి కలెక్టర్ ముందు ఆధారాలు ఇస్తాడు. ధర్మయ్య, సత్యంల మధ్య ఉన్న స్నేహం లోని గాఢతను, సత్యం పట్ల వారికున్న నిబద్ధతను గ్రామ పెద్దలు ఎవ్వరూ పాపయ్య, భూషయ్యమ్ కొటయ్యలతో సహా ఎవరూ అర్థం చేసుకోలేరు. సత్యం, ధర్మయ్య గ్రామం నుండి తప్పించుకొని నగరం వెళ్ళి, అక్కడ అనేక సమస్యలను ఎదుర్కొంటారు. తన చిన్ననాటి స్నేహితుడు భాను ( కృష్ణరాజు ) నేతృత్వంలోని మిలిటెంట్ విప్లవకారులు పాపయ్యను చంపబోతున్నారని ప్రసాద్ తెలుసుకుంటాడు. అతను పాపయ్యకు సమాచారం ఇవ్వమని సత్యం, ధర్మయ్యలకు చెబుతాడు. ఉగ్రవాదులు పోలీసులకు పోరాటం జరిగి తిరుగుబాటు నాయకుడు గాయపడి పట్టుబడతాడు. గ్రామంలో ధర్మయ్య, సత్యం వంటి నిజాయితీపరులు ఉండాల్సిన అవసరాన్ని గ్రామ

## చూపించాల్సిన సినిమా

పెద్దలు భూషయ్య, పాపయ్య, కోటయ్యలు గుర్తించడంతో సినిమా ముగుస్తుంది.

బాలమిత్రుల కథ 1972 లో వచ్చిన తెలుసు సినిమా. కె. వరప్రసాదరావు దర్శకత్వంలో గౌరి శేషు కంబైన్స్ ఎస్స్.వి.నరసింహారావు నిర్మించాడు. కొంగర జగ్గయ్య, కృష్ణంరాజు, గుమ్మడి, నాగభూషణం ప్రధాన పాత్రల్లో నటించారు. ఇది విభిన్న సామాజిక హోదా కలిగిన ఇద్దరు పిల్లల స్నేహం, రాజకీయ గ్రామ నేపథ్యంలో వారి స్నేహానికి వారి గురువు ఇచ్చిన మద్దతు యొక్క కథ

★★★★




## బాల ఆగేయం

నాన్న అంటే త్యాగము
కనిపించని దైవము
మురిపాలకు మూలము
కుటుంబ ఆధారము!

అతని జీవితం ధన్యము
పరుల కొరకు అంకితం
అలుపెరుగని ప్రయాణం
అతనికి మాత్రం సొంతం!

నాన్న ఆర్తి అమోఘం
మరువలేని జ్ఞాపకం
నాన్న కట్టే సౌధము
విలువ నేర్పే శిఖరము!

నాన్న ఉంటే గమనము
సులభమౌను అనుక్షణం
నాన్న లేక జీవనం
ఒడిదుడుకుల పయనం!

నాన్న అంటే నమ్మకం
నాయక ప్రతిరూపము
అతను నేర్పు మంత్రము
అంతులేని కావ్యము!

నాన్న ప్రేమ అమరము
కొలవలేని ప్రమాణము
అతని మనసు అమృతం
బ్రహ్మ సృష్టి అద్భుతం!

**అమ్మాజీ గుడ్ల**





# వండర్ కిడ్స్

నాగర్కర్నూల్ జిల్లా బల్మూర్కు చెందిన గౌరమోని గగన్ చంద్ర ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. తనకు చిన్నప్పటి నుంచే ఎలక్ట్రిక్ పరికరాల మీద ఆసక్తి ఎక్కువ. ఇంట్లో ఉన్న చిన్న వస్తువులతో ఏదో ఒక కొత్త ఆవిష్కరణ చేయడానికి ప్రయత్నించేవాడట. అంతేకాకుండా తయారుచేసిన వస్తువులను తన యూట్యూబ్ ఛానెల్ లో పోస్ట్ చేస్తుంటాడు. ఒకరోజు గగన్ వాళ్ల నాన్నతో కలిసి ఎలక్ట్రిక్ సైకిల్ కొనడానికి వెళ్తే, రూ.40 వేలు అవుతుందని చెప్పారట. అంత ఖర్చు దేనికి అవుతుందని ఆలోచించి.. దాన్ని తనే తయారుచేయాలని నిర్ణయించుకున్నాడు. అనుకున్నట్లుగానే తక్కువ ఖర్చుతోనే తయారుచేశాడు. అది చూసి స్కూల్లో ఉపాధ్యాయులు దానికి సోలార్ సిస్టమ్ని కూడా జత చేస్తే బాగుంటుందని సలహా ఇచ్చారట. దాంతో 'త్రీ ఇన్ వన్' హైబ్రిడ్ సైకిల్ని రూపొందించాడు గగన్. దాంట్లో సోలార్ సిస్టమ్, బ్యాటరీ, సాధారణ పెడలింగ్.. మూడూ ఉన్నాయి. సోలార్ సిస్టమ్ ఉంది కాబట్టి పగలు దాన్ని ఉపయోగించుకోవచ్చు. రాత్రుళ్లు బ్యాటరీ సాయంతో నడపొచ్చు. ఈ రెండూ కాదంటే.. పెడల్స్‌నూ తొక్కవచ్చు.

ఇది గంటకు 30 కి. మీ. వేగంతో 100 కిలోల వరకు బరువు లాగుతుంది. అంతేకాకుండా జీపీఎస్ నావిగేషన్, గూగుల్ మ్యాప్స్, కాల్స్ చేసుకునే సదుపాయంతో పాటు సెంట్రల్ లాకింగ్ అలారమ్ సిస్టమ్ కూడా ఉన్నాయి. దీని తయారీకి రూ.25వేలు ఖర్చు అయిందట. తెలంగాణలో నిర్వహించిన గ్లోబల్ సమిట్లో ఈ సైకిల్ను ప్రదర్శించడమే కాకుండా జాతీయ స్థాయిలో ఇన్స్పైర్ అవార్డునూ అందుకున్నాడు గగన్. కొత్త ఆవిష్కరణను చేసినందుకు 'యంగ్ సైంటిస్ట్' అవార్డును గెలుచుకున్నాడు. ఆ సైకిల్ ఒకటే కాకుండా ఇంజిన్, ఎలక్ట్రిక్ బ్యాటరీ రెండూ కలిపి వినియోగించేలా ఓ బైక్ ని తయారుచేశాడు. దానికి బిగించిన బ్యాటరీ సాయంతో గంటకు 90కి.మీ. వేగంతో 100 కి.మీ. ప్రయాణించవచ్చు. పెట్రోల్ ఇంజిన్తో బైక్ నడుస్తున్నప్పుడే బ్యాటరీ రీఛార్జ్ అవుతుంది. దీని తయారీకి రూ.50 వేలు ఖర్చయింది. త్రీ ఇన్ వన్ పద్ధతిలో కారును కూడా తయారుచేశాడు.

★★★★

## ధారావాహిక



# విదురుడు

ధృతరాష్ట్రునికి విదురుడు,సంజయుడు,కణికుడు అనే ముగ్గురు ముఖ్యమంత్రులు ఉన్నారు.విదురుడు ధృత రాష్ట్రుడికి తమ్ముడు అవుతాడు. అయితే అంధుడు కావడంతో ధృతరాష్ట్రుడికి మొదట రాజ్యం అప్పగించలేదు. పాండురాజు మరణించాక ధృతరాష్ట్రుడికి రాజ్యాధికారం వస్తుంది. వాస్తవానికి అప్పుడు విదురుడికి బాధ్యతలు అప్పగించాలి కానీ విదురుడి పుట్టుక వెనుకున్న కథ వల్లే అతనికి రాజ్యాధికారం రాలేదు. దేవరన్యాయంతో తనకోడళ్ళకి సంతతి ప్రసాదించమని వ్యాసమహర్షిని సత్యవతి కోరుకుంటుంది.అంబికకు గుడ్డివాడు పుడతాడని వాళ్ల అత్తకు తెలుస్తుంది. దీంతో ఆమె మళ్లీ కోడల్ని వ్యాసమహర్షి దగ్గరకు పంపాలనుకుంటుంది. కానీ వ్యాసుడి వేషధారణ చూసి భయపడిన ఆ కోడలు తన దాసికి అసలు విషయం చెబుతుంది. దయచేసి నా కోరిక మన్నించి ఆ వ్యాసుడి దగ్గరకు నువ్వు వెళ్లు అని కోరుతుంది. తన మాదిరిగానే వేషం వేసి దాసిని వ్యాసుడి దగ్గరకు పంపుతుంది. ఆమె వ్యాసుడు చెప్పినట్లు శ్రద్ధగా అతనికి సహకరిస్తుంది.దీంతో ఎంతో జ్ఞానం కలిగిన విరుదుడు దాసికి జన్మిస్తాడు. ఎంతో జ్ఞానం ఉన్నా కూడా దాసికి పుట్టాడని అతనికి రాజ్యాన్ని అప్పగించలేదు. అయినా విదురుడు కూడా రాజ్యం కోసం ఎప్పుడూ ఆశపడలేదు. ధృత రాష్ట్రుడికి మంత్రిగా ఉంటూ తన సేవలు అందిచాడు. అయితే ధృతరాష్ట్రుడికి దుర్యోధనుడు పుట్టగానే విరుదుడు అతని జాతకం మొత్తం అన్నకు చెబుతాడు. అన్నా.. దుర్యోధనుడు మన వంశాన్ని నాశనం చేసేస్తాడు.. ఇతనికి అధికారం ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వకూడదని చెబుతాడు. కానీ ధృతరాష్ట్రుడు కొడుకంటే అమితమైన ప్రేమ ఉండడం వల్ల విరుదుడి మాట అస్సలు లెక్కచెయ్యడు. ఇక ధృతరాష్ట్రుడు ధర్మరాజుని జూదానికి పిలుచుకురావడానికి కూడా విదురుడినే వాడుకుంటాడు. విదురుడంటే ధర్మరాజుకు ఎంతో నమ్మకం.ఇక ధృతరాష్ట్రుడు అంధుడుకావడంతోనే అతనికి అన్ని రకాలుగా అండగా నిలిచి రాజ్యపాలనతో సలహాలిస్తాడు విదురుడు. ధృతరాష్ట్రుడికి ఏ కష్టం వచ్చినా సరే మొదట విదురునితోనే చెప్పుకునేవాడు. విదురుడు కూడా ధృతరాష్ట్రుడికి ఒక రాజు ఎలా ఉండాలో, అతని గుణాలు ఎలా ఉండాలో ఎన్నో సార్లు వివరిస్తాడు. విదురుడి నీతి సూత్రాల్లో కొన్ని....

“ప్రతి మనిషి కూడా సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలి కానీ చెడ్డ పేరు తెచ్చుకోకూడదు. ఇతరుల విషయంలో



ఉండకూడదు. మద్యపానం, ఇతరులను అనవసరంగా ఆడిపోసుకోవడం వంటివి అస్సలు చేయకూడదు." మిత్రుడిని ద్వేషించకూడదు. అలాగే ఎవరి శ్రేయస్సు అయితే మనం కోరుకుంటామో వాళ్లకు మంచి చేయడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉండాలి. చావు బతుకుల్లో ఉన్నా కూడా ధర్మాన్ని వీడకూడదు. విదురుడు బతికినంత కాలం నీతి, నిజాయితీలనే నమ్మాడు." పాండువులకు సహకరించాడనే కారణంతో ఒకసారి దృతరాష్ట్రుడు విదురుడిని తన దగ్గర నుంచి వెళ్లిపొమ్మని

ఎప్పుడూ ఈర్ష్య ఉండకూడదు. పొగడ్తలకు ఎప్పుడూ కూడా పొంగిపోకూడదు. పాలించే వాణ్ని, దేవుణ్ని, భార్యను, బంధువులను నిర్లక్ష్యం చేస్తే కచ్చితంగా అశుభాలే ఎదురవుతాయి. తెలివి తక్కువ వాళ్లు ఏం చేస్తారంటే... తమను ఎక్కువగా ఇష్టపడే వారిపై ద్వేషం పెంచుకుంటారు. తమను ఎక్కువగా ద్వేషించేవారిపై ఇష్టం పెంచుకుంటారు.

ఒంటిరిగా ఉండడం, ఒంటిరిగా ఆలోచించడం, ఒక్కడే తినడం, ఒక్కడే ప్రయాణాలు చేయడం అనేది అస్సలు మంచిది కాదు. ఈ ప్రపంచంలో క్షమాపనకు మించినది ఇంకొకటి లేదు. ఇతరు స్త్రీల పట్ల వ్యామోహం

కోప్పడుతాడు. కానీ విదురుడు వెళ్లిపోగానే మళ్లీ పిలుపించుకుంటాడు. విదురుడి లేకుండా ధృతరాష్ట్రుడు ఒక్క క్షణం కూడా ఉండలేకపోయేవాడు.

★★★★



## ధారావాహిక



# శంభాజీ

గోల్కొండ, బీజాపూర్లను మొఘల్ ముట్టడుల సమయంలో, బీజాపూర్ కి చెందిన ముస్లిం ఉలేమా,సహ మతస్థుల పై యుద్ధం చేయడం ఎలా సమర్థిస్తావని ఔరంగజేబు ను ప్రశ్నించాడు. ఔరంగజేబు సమాధానం ఏమిటంటే, సుల్తాన్ ఈ ప్రాంతం అంతటా ముస్లింలకు హాని కలిగిస్తున్న శంభాజీకి, సుల్తాన్ ఆశ్రయం ఇచ్చి, సహాయం చేశాడని, అతడు ఆ ప్రాంతమంతా ముస్లిం లకు హాని చేస్తున్నాడని, అంతేకాక రాజ్య నియంత్రణను ఇద్దరు బ్రాహ్మణ మంత్రులకు అప్పగించిన నెరణీకని అబుల్ హసన్ ని కూడా ఔరంగజేబు ఖండించాడు.

దక్కన్ సుల్తానతుల పతనం దక్కన్ చరిత్రలో "దక్కన్ యుద్ధాలు" అని పిలువబడే కొత్త అధ్యాయానికి నాంది పలికింది ఔరంగజేబు గోల్కొండ, బీజాపూర్లను ముట్టడిస్తున్నా సమయంలో శంభాజీ పన్హాలా కోట నుండి అతని కదలికలను గమనించాడు. ఈ రెండు కీలక కోటలయిన బీజాపూర్, గోల్కొండలు చేతికి వచ్చిన తర్వాత, అపరమయిన సంపద, సైనిక వనరులు మొఘల్ ల చేతుల్లోకి వచ్చాయి. అనంతరం దక్కన్ భూభాగం పై అవగాహన ఉన్న బీజాపూర్ కు చెందిన అనుభవజ్ఞుడైన సేనాధిపతి సర్జా ఖాన్ ను ఔరంగజేబు నియమించాడు.

1687 డిసెంబరులో, శంభాజీ పంపిన హంబిరావ్ మోహితే తో కూడిన మరాఠా సేనలు , సర్జా ఖాన్ నేతృత్వంలోని మొఘల్ సేనలతో వై అనే స్థలంలో యుద్ధం జరిగింది. దానినే చరిత్రలో వైయుద్ధం అంటారు మరాఠా దళాలు విజయం సాధించినప్పటికీ, సంఘర్షణ సమయంలో మోహితే ఫిరంగి దాడిలో చంపబడ్డాడు. ఈ యుద్ధం తరువాత శంభాజీ సైనిక బలం క్షీణించి, తక్కువ మంది సైనికులతో స్థలం మార్చ వలసి వచ్చింది. రాయ్గఢ్, పన్హళ కొండల మధ్య ఉన్న అతని శిబిరం మొఘల్ గూఢచారుల వలలో పడింది. షిర్కేస్ వంశానికి చెందిన మరాఠా వర్గం, శంభాజీ కదలికలను మొఘలులకు తెలియజేయ చేసి ద్రోహం చేసింది. ఫలితంగా శంభాజీ ఆచూకీ వెల్లడైంది. చివరికి రాజ్యాన్ని రక్షించడానికి ప్రయత్నించినప్పటికీ, శంభాజీ తనను తాను రక్షించుకోవడంలో విఫలమయ్యాడు.

సంగమేశ్వర్ వద్ద ముకర్రబ్ ఖాన్ ఆకస్మికంగా దాడి చేయడంతో జరిగిన యుద్ధంలో మరాఠాల కు నష్టం కలిగి ఓటమి ఎదురయింది. ఐదుగురు మరాఠాలు చంపబడ్డారు, మిగిలిన వారు పారిపోయారు. శంభాజీ మంత్రి కవి కలష్ పట్టుబడ్డాడు, అయితే శంభాజీ స్వయంగా

తప్పించుకుని ఒక ఆలయనికి పారిపోయి ఆశ్రయం పొందాడు. మొఘలులు అతను దాక్కున్న స్థలాన్ని కనిపెట్టి ,శంభాజీని 1689 ఫిబ్రవరి 1న బందీగా పట్టుకున్నారు. శంభాజీ అధికారులలో మరో ఇరవై ఐదుగురు కూడా బందీలయ్యారు. ముకర్రబ్ ఖాన్ వారిని అక్లుజ్ కు తీసుకు వెళ్ళాడు. అక్కడ ఔరంగజేబు కూడా ఉన్నాడు. ఈ వార్త తో కు సంతోషించి ఔరంగజేబు ఆ ప్రాంతానికి 'అసద్ నగర్' అని పేరు పెట్టాడు.



శంభాజీ ని , కవి కలష్ లను భీమా నది సమీపంలోని ఒక సైనిక శిబిరానికి తీసుకెళ్లారు. రాజ హోదా ఉన్నప్పటికీ, బీజాపూర్, గోల్కొండ పాలకులకు మొఘలులు ఇచ్చిన గౌరవాన్ని శంభాజీకి ఇవ్వలేదు. అతడిని, అతని మంత్రులను గంటలు వేలాడే మూర్ఖుల టోపీలు ధరింప చేసి, బఫూన్లుగా ఒంటెపై కూర్చో పెట్టి మోగుతున్న డప్పుల శబ్దాల మధ్య మొఘుల్ శిబిరాల లలో ఊరేగించి అవమానించారు. తరువాత వారిని కృతజ్ఞతా ప్రార్థన చేస్తున్న ఔరంగజేబు ఎదుట ప్రవేశ పెట్టారు. మొఘల్ చరిత్రకారుడు, ఖఫీ ఖాన్ , ఈశ్వర్ దాస్ నాగర్ ప్రకారం, అదే రాత్రి, శంభాజీ, కవి కలాష్ లకు వేడి చేసిన ఎర్రటి ఇనుపాలతో అంధులని చేశారు. 1689 మార్చి 11న, ఔరంగజేబు శిబిరం ఉన్న భీమా నది దగ్గర ఉన్న కోరేగావ్ వద్ద, శిరచ్ఛేదం చేయ బడ్డాడు. దక్కనులో ఆరు సంవత్సరాలు పూర్తి కాక ముందే ఔరంగజేబు కల నెరవేరింది. నర్మదా నుండి తుంగభద్ర వరకు ఉన్న మొత్తం ప్రాంతం ఇప్పుడు అతని ఆధీనంలో కి వచ్చింది. శివాజీ ఒకప్పుడు పోరాడిన భూమి వశమయ్యింది. ప్రతిఘటనకు సంకేతాలు లేవు.

★★★★



# తరగతి గదే ఒక ప్రయోగశాల

మీలో  చాల మంది చక్కగా ప్రయోగ శాలలో  సైన్సు ప్రయోగాలను విద్యార్థులకు సులభంగా వివరిస్తూ ఉంటారు . వాటిని అక్షరబద్ధం చెయ్యండి . ఒకటి రెండు బొమ్మలు( ఫోటో తీసి ) కలిపి మాకు పమపండి .ఉత్తమమైన ప్రయోగాన్ని ప్రచురించటమే కాక బహుమతి కూడా గెలుచుకొండి .

మీ పేరు :

పాఠశాల చిరునామా :

ప్రయోగం పేరు :

ప్రయోగం వివరణ :

ప్రయోగం బొమ్మలు :



చివరగా ప్రయోగం మీ సొంతమని హామీ పత్రం తప్పనిసరి . ఎదో ఒక బొమ్మలో మీరు ఉండేటట్లు చుడండి .

మీలో  చాల మంది చక్కగా ప్రయోగ శాలలో  సైన్సు ప్రయోగాలను విద్యార్థులకు సులభంగా వివరిస్తూ ఉంటారు .మీరు కనుక మీ పాఠశాలలో సైన్సు ఎక్సిబిషన్ నిర్వహించే ఉద్దేశ్యం ఉంటె మాకు తెలియ చెయ్యండి . మీకు ప్రోత్సాహం ఇవ్వటమే కాకుండా , మీ ప్రదర్శనకు సంబంధించిన వార్తలను ఫోటోలతో  ఉచితంగా పత్రికలో ప్రచురిస్తాము .

మీ విద్యార్థులకు  ఆధునిక సాంకేతిక అంశాలపై అవగాహనా లేదా ?అటువంటి కార్యక్రమం నిర్వహించాలని అనుకుంటున్నారా ? అయితే మాకు రాయండి , కృత్రిమ మేధ, రాకెట్ ప్రయోగాలు , బయోటెక్నాలజీ ..ఇలా వివధ రంగాలలో నిష్ణాతులైన వారిచే ఉచితంగా అవగాహనా కార్యక్రమం నిర్వహిస్తాము .పూర్తిగా ఉచితం ..ఎటువంటి  రుసుము అవసరం లేదు .




రాజమండ్రిలో కల్తీ పాలు తాగి నలుగురు మరణించారు. పలువురు ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉంది. ఈ నేపథ్యంలో తెల్లనివన్నీ పాలుకావని.. వాటిలో సైతం కల్తీ ఉంటుందనే విషయం ప్రజలకు క్లియర్ కట్‌గా అర్థమైంది. పాలు నిజమైనవో.. కల్తీ జరిగిందనే దానిని గుర్తించేందుకు.. పలు సింపుల్ చిట్కాలున్నాయి. వాసన, రుచి..

స్వచ్ఛమైన పాలు స్వల్ప తీపి వాసన కలిగి ఉంటుంది. ఇంకా చెప్పాలంటే క్రీమ్ రుచిని కలిగి ఉంటాయి. అలా కాకుండా పాలు చేదుగా లేదా వింతైన రసాయన వాసర కలిగి ఉంటే.. అది కల్తీ పాలుగా గుర్తించవచ్చు.

పాలలో పిండి లేదా.. ?

కొద్దిగా పాలు తీసుకోవాలి. అందులో ఒకటి లేదా రెండు అయోడిన్ ద్రావణం చుక్కలు వేయాలి. ఆ వెంటనే పాలు నీలి రంగులోకి మారితే.. అందులో పిండి లేదా స్టార్చ్ కలిపారని గుర్తించాలి. అలా కాకుండా పాలు సాధారణ తెలుపు రంగులోనే ఉంటే.. కల్తీ జరగలేదని నిర్ధారణకు రావాల్సి ఉంటుంది.

సర్ఫ్, సబ్బు, నూనెల కల్తీ..

పాలను బాగా మరిగించినప్పుడు.. అవి పసుపు రంగులోకి మారితే.. అందులో సర్ఫ్, సబ్బు లేదా నూనె పదార్థాలు కలిపారని భావించాలి. అదే స్వచ్ఛమైన పాలు మరిగించినప్పుడు రంగు మారదు. అలాగే పాలను సీసాలో వేసి బాగా కుదిపితే.. అధికంగా నురగ వస్తే తప్పకుండా కల్తీ జరిగినట్లు నిర్ధారించుకోవాలి.

గంజి పౌడర్ కలిస్తే..

5 మిల్లీ లీటర్ల పాలలో 2 స్పూన్ల ఉప్పు కలపాలి. ఈ మిశ్రమం నీలి రంగులోకి మారితే.. పాలలో గంజి పౌడర్ కలిపినట్లు గుర్తించాలి.

# ప్రయోగశాల

యూరియా కలిపితే..

నీటిలో యూరియాను వినియోగించి కల్తీ పాలను సైతం తయారు చేస్తున్నారు. దానిని యూరియా స్ట్రిప్స్ ద్వారా గుర్తించాలి. ఈ స్ట్రిప్స్.. మందుల షాపుల్లో లభ్యమవుతాయి. అలా కాకుంటే.. పాలను వేడి చేసినప్పుడు ఆవిరిలో వచ్చే ఘన పదార్థాల వాసన ద్వారా సైతం గుర్తించవచ్చు.

పాలలో నీటికి కలిపారంటే ఇలా..

ఒక పలకను ఏటవాలుగా ఉంచాలి. దానిపై పాల చుక్కను జార విడవాలి. పాలు నెమ్మదిగా.. తెల్లని గీత లాగా కిందకు జారితే స్వచ్ఛమైనవని అర్థం. అలా కాకుండా చాలా వేగంగా జారితే మాత్రం పాలలో నీరు కలిపినట్లు గుర్తించాలి.

వేడి చేస్తే సరిగ్గా మీగడ కట్టదు..

స్వచ్ఛమైన పాలు కాచి.. చల్లార్చిన తర్వాత పైన మీగడ చిక్కగా అంటే మందంగా కడుతుంది. కానీ కల్తీ పాలు త్వరగా పాడవుతాయి. వేడి చేసినప్పుడు సరైన మీగడ కూడా రాదనే విషయాన్ని గమనించాలి.

★★

# బొమ్మకు కథ

ఈ క్రింది బొమ్మకు కథ రాసి పంపండి ఉత్తమమైన కథకు రూ 116 /-బహుమతి పొందండి నిబంధనలు :పది సంవత్సరాల పిల్లలకు మాత్రమే ,కథ కనీసం ప్రింటులో ఒక పేజి రావాలి కథ యుని కోడ్ లో టైపు చేసి పంపాలి ,చేతి రాత కథలు స్వీకరించబడవు పంపవలసిన చిరునామా sumathibalapatrika@gmail.com ఆఖరు తేది :15-02-2026



## బొమ్మలు వేసి పంపండి

### అంశం : సముద్ర తీరం

నిబంధనలు :పది సంవత్సరాల పిల్లలకు మాత్రమే ,A4 సైజు పపెర్ మీద గీసి ఫోటో తీసి పంపండి

తల్లి తండ్రులు , ఉపాధ్యాయులు పిల్లలను పోటిలకు ప్రోత్సహించండి .పోటిలో గెలిచిన వారి ఫోటతో పాటు వారి తల్లి తండ్రుల , ఉపాద్యాయుల వివరాలు కుడా ప్రచురిస్తాము

పంపవలసిన చిరునామా

sumathibalapatrika@gmail.com

ఆఖరు తేది :15-05-2026

## పజిల్:

మూడు సింహాలు , మూడు మేకలు ఒక నది ఒడ్డున ఉన్నాయి .వాటిని పడవ ద్వారా నది అవతలి ఒడ్డుకు చేర్చాలి .

నియమాలు :1. మేకలకంటే సింహాలు ఎక్కువ ఉంటె సింహాలు మేకల్ని తింటాయి


2. పడవలో ముగ్గురు మాత్రమే ప్రయాణించవచ్చు

వివరంగా మీ సమాధానం రాయండి .ఉత్తమ సమాధానానికి 116/- బహుమతి పొందండి .

ఆఖరు తేది :15-05-2026


# బొమ్మల కథ




దొంగల నాయకుడు ఒక గుహ దగ్గరకు వెళ్లి పెద్దగా తెరుచుకో ససేం అని అరిచాడు .

# బొమ్మల కథ



దానితోగుహ కి అడ్డంగా ఉన్న పెద్ద బండరాయి పక్కకు జరిగి గుహ లోపలకు దారి ఏర్పడింది .
తన తోటి దొంగలను తమతో తెచ్చిన విలువైన వస్తువులను గుహలో దాచమని ఆదేశించాడు



అందరు దొంగలు తమతో తెచ్చిన వస్తువులను , డబ్బును గుహలో దాచటానికి లోపలకు వెళ్ళారు .
ఇదంతా చెట్టు పైన ఉన్న ఆలీబాబా గమనించ సాగాడు




# బొమ్మల కథ




బయటకి వచ్చాక , దొంగల నాయకుడు ' ముసుకో ససేం 'అని అరవగా , మళ్ళీ గుహకు అడ్డంగా బండ రాయి వచ్చి నిలబడి దారి ముసుకు పోయింది

వాళ్ళ నాయకుడు, మిగిలిన వాళ్ళు గుర్రాలను ఎక్కి వచ్చిన దారినే మళ్ళీ వెళ్లి పోయారు (ఇంకా ఉంది)





# తప్పులు కనిపెట్టండి ..


1965
DRUGS
AND SHOES
BARBER
HARDWERE
LAWN MOWERS
NAILS SAWS
ONE WAY
PIZZA
PIES
RAIL CROSSING
WAY
ELITE
FLOURS
MAIL
DROP



# కనుక్కోండిచూద్దాం

## రాకెట్ భూమిని చేరే మార్గం చూపండి ....




| | | | |
|---|---|---|---|
| 1. ఎండాకాలం | వే | | |
| 2. జీతం | వే | | |
| 3. మురళి | వే | | |
| 4. బాధ | వే | | |
| 5. దేవుడు | వే | | |
| 6. రయము | వే | | |

ఎదురుగా ఉన్న గళ్ళలో సరి అయిన సమాధానం

"వే" తో మొదలయ్యే తెలుగు పదాలతో పూరించండి



# రంగులు వేయండి




1. pink  2. brown  3. black
4. yellow  5. blue  6. green
7. purple

